# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక





సంపుటి :12 సంచిక :359 మంగళవారం 1-9-2026 పేజీలు:8 వెల:3 https://www.epaperjournalistdiary.com/




## కృష్ణాజలాలపై సీఎం మౌనం..

- తెలంగాణకు తీరని ద్రోహం
- ఏపీ ప్రభుత్వానిది అడ్డగోలు నీటి దోపిడీ
- కేఆర్ఎంబీది ప్రేక్షకపాత్రే
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించాలి
- మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్

హైదరాబాద్

కృష్ణా జలాల దోపిడీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మౌనంగా ఉండడం తెలంగాణకు తీరని ద్రోహం చేయడమే అవుతుందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను ఏపీ ప్రభుత్వం అక్రమంగా దోపిడీ చేస్తున్నదని సోమవారం ఎక్స్ ద్వారా ఆయన ట్వీట్ చేశారు. ఏపీ ప్రభుత్వం అడ్డగోలుగా నీటిని తరలిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపకపోవడం తెలంగాణ రైతాంగానికి తీరని నష్టమని తెలిపారు. నీటి కేటాయింపులు లేకున్నా వరద జలాలు రాకున్నా వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఏపీ ప్రభుత్వం బేసిన్ దాటి కృష్ణా జలాలను యథేచ్ఛగా తరలిస్తున్నదని పేర్కొన్నారు. అయినా సీఎం రేవంత్‌రెడ్డి చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంతో

-మిగతా 2 లో



02

## టీవీకే-కాంగ్రెస్ మధ్య విబేధాలు..

- ప్రధానిగా రాహుల్‌కు విజయ్ మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పట్టు
- మద్దతు లేకుంటే మంత్రి పదవులకు రాజీనామా చేస్తామని హెచ్చరిక
- విజయ్‌ను జాతీయ నాయకుడిగా ప్రాజెక్ట్ చేస్తున్న టీవీకే నేతలు
- కూటమి బలంపై కాంగ్రెస్ వ్యాఖ్యలు.. రాజకీయంగా వేడెక్కిన తమిళనాడు



02

## అమెరికా-కెనడా మధ్య వాణిజ్య యుద్ధం

- కెనడా దారుణమైన దుర్వినియోగదారు
- కెనడాలో ఉన్న కంపెనీలన్నీ అమెరికాకు వచ్చేయాలి
- ట్రూత్‌లో ట్రంప్ వరుస పోస్టులు

# 30 ఏళ్ల కల సాకారం

### వెలిగొండ ప్రాజెక్టు" తొలిదశ ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- నల్లమల కొండల్ని చీల్చుకుని నల్లమల సాగర్‌కు పరుగు తీసిన కృష్ణమ్మ జలాలు
- కృష్ణా జలాలకు సీఎం జలహారతి, సాష్టాంగ నమస్కారం
- తొలిదశతో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు..
- 4 లక్షల మందికి తాగునీరు
- 2028లో వెలిగొండ ప్రాజెక్టు రెండోదశ పూర్తి...
- మార్కాపురంలోనూ కృష్ణా పుష్కరాలు
- దోర్నాల వద్ద బహిరంగ సభలో సీఎం చంద్రబాబు వెల్లడి

దోర్నాల, మార్కాపురం, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ : ఆగస్టు 31; మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల సాకారమైంది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం జాతికి అంకితం చేశారు. దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద నల్లమల కొండల్లోని జంట సొరంగాల నుంచి వెలువడిన కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జల హారతి ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ప్రాజెక్టు తొలిదశ ప్రారంభోత్సవానికి సూచికగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కరవునేలను తాకిన కృష్ణా జలాలకు ముఖ్యమంత్రి సాష్టాంగ నమస్కారం చేశారు.

**నల్లమల సాగర్ వైపు కృష్ణా జలాల పరుగులు**

శ్రీశైలం జలాశయంలోని కొల్లం వాగు నుంచి గ్రావిటీ ద్వారా తరలించిన కృష్ణా జలాలు వెలిగొండ జంట సొరంగాల మీదుగా గంటవానిపల్లె ఆక్విడెక్టుకు చేరుకుని నల్లమల సాగర్ వైపు పరుగులు తీశాయి. నల్లమల కొండలను చీల్చుకుని కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మకు స్థానిక మహిళలు, ప్రజలు పుష్పాలతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం పవిత్ర జలాలను సీఎం చంద్రబాబు మంత్రులు, అధికారులు,

-మిగతా 2 లో









## నేపాల్‌కు మళ్లీ ముప్పు

- పెరిగిన భోటేకోసి నీటి మట్టం
- చైనా నుంచి వరద హెచ్చరికలు
- 903కు చేరిన మృతులు
- 5,000 మందికి పైగా మిస్సింగ్
- సొరంగాల్లో భారత్ బృందం వెతుకులాట
- కుళ్లిపోతున్న మృతదేహాలు.. సామూహిక అంత్యేష్టియులు
- గుర్తింపు కోసం డీఎన్ఏ పరీక్షలు షురూ

ఖాట్మండు:

ఆగస్టు 26న నేపాల్, టిబెట్ సరిహద్దు హిమాలయాల్లో మంచు, రాయి కరగడంతో మొదలైన ఆకస్మాత్తు వరదలో నేపాల్ జాతీయ విపత్తు ప్రాధికార సంస్థ సోమవారం సాయంత్రం విడుదల చేసిన లెక్కల ప్రకారం 903 మంది మరణించారు. 5,000 మందికి పైగా తప్పిపోయినవారు. తప్పిపోయినవారిలో 592 మంది విదేశీయులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో పనిచేసిన 933 మంది, భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. 10,451 మందిని రక్షించారు. మృతదేహాలు ఎక్కువగా చిత్వన్ జిల్లాలో 272, తూర్పు నావల్పరాసిలో 207, పశ్చిమ నావల్పరాసిలో 151, నువాకోట్‌లో 95, గోర్ఖాలో 62, ధాడింగ్‌లో 55, తనహూన్‌లో

-మిగతా 2 లో

# విపక్షం విఫలం

- రోజుల్లో ఒక్కరోజైనా అసెంబ్లీకి రాని కెసిఆర్
- బంధువులు చనిపోతే వెళ్తారు.. మనవడు గాయపడితే పరామర్శిస్తారు.. కానీ ప్రజల కోసం ఒక్కరోజూ బయటికి రారు
- ఈ వెయ్యి రోజుల్లో కెసిఆర్ కు రూ.1.24 కోట్ల జీతం
- ఆయన భద్రతకు రూ.22కోట్ల ఖర్చు
- వెయ్యి రోజుల్లో నేను ఒక్కరోజు సెలవు తీసుకోలేదు
- నాకు, ఆయనకు పోలికా?
- కెసిఆర్ రాజీనామా కోరుతూ 6న ఇందిరా పార్కు వద్ద భారీ స్థాయిలో నిరసన
- 7నుంచి అసెంబ్లీలో బిఆర్ఎస్ భాగోతం బయటపెడతా
- 32 నెలలుగా ఫస్ట్ నే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం
- ఎన్ని ఇబ్బందులు వచ్చినా.. ఉద్యోగుల జీతాలు ఆపలేదు
- అంబర్ పేటలో 10 ఎకరాల్లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు
- అల్వాల్ టిమ్స్ కు అంజయ్య.. ఎల్బీనగర్ టిమ్స్ కు కొండా లక్ష్మణ్ బాపూజీ.. వరంగల్ ఆస్పత్రికి జయశంకర్ పేర్లు పెడతాం
- హైదరాబాద్ లోని మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

### కెసిఆర్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ నేటినుంచి ఊరూరా ఆందోళనలు



హైదరాబాద్

కెసిఆర్ కు, నాకు పోలికా..? నందికి, పందికి ఉన్నంత తేడా ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా కెసిఆర్ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. 1,000 రోజుల ప్రభుత్వ సొమ్ము మెక్కి గంట కూడా పనిచేయని కెసిఆర్ వెంటనే రాజీనామా చేయాలని అన్ని చోట్లా నిరసనలు తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. నేటి నుంచి ఆరు రోజుల పాటు ప్రతిపక్ష నాయకుడు రాజీనామా చేయాలన్న డిమాండ్ తో నిరసనలు తెలపాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈనెల 06వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిరసన కార్యక్రమాన్ని

-మిగతా 2 లో





## ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపాలనకు వెయ్యి రోజులు

- ప్రజాపాలన వెయ్యి రోజులు పూర్తి చేసుకోవడం చారిత్రాత్మక ఘట్టం
- రైతు, మహిళ, యువత సంక్షేమమే ప్రభుత్వ విధానాల కేంద్రబిందువు
- రూ.2 లక్షల రుణమాఫీతో 25 లక్షలకుపైగా రైతులకు లబ్ధి
- రైతుభరోసా, బోనస్‌లతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్
- 70 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలతో యువతకు భరోసా
- యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం
- బీసీ కులగణన, 42 శాతం రిజర్వేషన్లతో సామాజిక న్యాయానికి పెద్దపీట
- ప్రజా సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: మహేష్‌కుమార్ గౌడ్

హైదరాబాద్

ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో ప్రజాపాలన ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకోవడం ఒక మైలురాయి అని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. వెయ్యి రోజుల పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రైతులు, మహిళలు, యువత, వ్యవసాయ కూలీలు, బలహీనవర్గాలను ప్రభుత్వ విధానాలకు కేంద్రబిందువుగా మార్చామని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రూ. 2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసి 25.35 లక్షల మంది రైతులకు రూ. 20 వేల కోట్లకు పైగా ప్రయోజనం కల్పించామని చెప్పారు. రైతు భరోసా కింద ఇప్పటివరకు రూ.

-మిగతా 2 లో

## సర్' ద్వారా దేశ జనాభాను ఈసీ తగ్గిస్తున్నది



02

- ఢిల్లీలో 47 లక్షల ఓటర్ల పేర్లు తొలగింపుపై ఆప్ అధినేత ఆగ్రహం
- 'సర్' పేరుతో ఓటర్లను తగ్గిస్తున్నారని ఎన్నికల సంఘంపై విమర్శలు
- 1.45 కోట్ల ఓటర్లలో 97.53 లక్షల పేర్లే ముసాయిదా జాబితాలో
- జనాభా పెరుగుదలపై ఆందోళన అవసరం లేదంటూ కేజ్రీవాల్ వ్యంగ్యాస్త్రాలు
- '140 కోట్లను 50 కోట్లకు తగ్గించే శక్తి సర్‌కే ఉంది' అంటూ ఎక్స్‌లో వ్యాఖ్య
- జూన్ 30 నుంచి ఆగస్టు 7 వరకు సాగిన ప్రత్యేక సవరణ ప్రక్రియ
- 67 శాతం ఓటర్ల వివరాలే డిజిటలైజ్ చేసినట్లు ఈసీ వెల్లడి
- ఢిల్లీ ఓటర్ల జాబితాపై రాజకీయ దుమారం రేపిన ఆప్ ఆరోపణలు

## పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన



02

- మార్కాపురం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు
- హెలిప్యాడ్ వద్ద బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన గుంటూరు రేంజ్ ఐ.జీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి మార్కాపురం జిల్లా ఎస్పీ

# నేపాల్‌కు మళ్లీ ముప్పు

మొదటి తరువాయి

37, రసువా జిల్లాలో 24 వెలికితీశారు. వరద మొదలైన రసువాలో తక్కువ మృతదేహాలు వెలుగులోకి రాగా గల్లంతు అయిన వారి సంఖ్య ఎక్కువగా ఉంది. నువాకోట్‌లో 1,548 మంది, రసువాలో 865 మంది తప్పిపో యినట్లు జిల్లా కేంద్రాల వర్గాలు వెల్లడించాయి. టిబెట్ వైపు 16 మంది మరణించారు, 546 మంది తప్పిపోయారు. రెండు వైపులా కలిపి మృతులసుమారు 919, తప్పిపోయినవారు సుమారు 4,793గా నమోదైంది. మొత్తంగా 90 వేల మందికి పైగా వరద బాధితులయ్యారు. త్రిశూలి, చిలిమే, లాంగ్‌టాంగ్ ప్రాంతాల్లో జలవిద్యుత్ సొరంగాల్లో ఇంకా చిక్కుకున్నవారి కోసం నేపాల్ సైన్యం, భారత సొరంగ రక్షణ బృందం కలిసి వెతుకుతున్నాయి. సుమారు 90 మంది సొరంగాల్లో ఉండవచ్చని అధికారులు అంచనా వేశారు. భోటేకోసి నది నీటి మట్టం మళ్లీ పెరిగిందని చైనా వైపు నుంచి సమాచారం రావడంతో కొత్త వరద హెచ్చరికలు కొనసాగుతున్నాయి. వర్షం, దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు హెలికాప్టర్ల ద్వారా సహాయక, రక్షణ చర్యలను ఆలస్యం చేస్తున్నాయి. బాట్లుండు నుంచి రసువాగడి, చైనా సరి హద్దు మార్గం పలు చోట్ల కొట్టుకుపో యింది. పునరుద్ధరణకు నెలలు పట్టవ చ్చు. దిగువ జిల్లాల్లో మృతదేహా లు కుళ్లిపోతుండటంతో సామూహిక అత్యేష్టియులు జరుగుతున్నాయి. గుర్తింపు కోసం డీఎన్ఏ పరీక్షలు మొదల య్యాయని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

# ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపాలనకు వెయ్యి రోజులు

మొదటి తరువాయి

36 వేల కోట్లు అందించామని, ఎకరానికి రూ. 12 వేలకు పెంచామని వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్లు, సన్నవడ్లకు బోనస్‌తో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశామని తెలిపారు. వ్యవసాయ రంగానికి రూ. 1.75 లక్షల కోట్లు ఖర్చు చేసి రికార్డు సృష్టించామని, ఉచిత వ్యవసాయ విద్యుత్ కోసం రూ. 30 వేల కోట్లు, రైతుభీమాకు రూ. 3,500 కోట్లు, సన్నవడ్ల బోనస్‌కు దాదాపు రూ. 4 వేల కోట్లు కేటాయించామని చెప్పారు. పేదల సంక్షేమంలో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రూ. 500కే ఎల్పీజీ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, మొత్తం 1.06 కోట్ల ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మందికి ప్రయోజనం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

యువతకు ఉద్యోగాలు.. విద్యకు పెద్దపీట :

తెలంగాణ యువతలో విశ్వాసం కలిగించేలా 70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. యువత నైపుణ్యాభివృద్ధి కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని, ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో అల్పాహారం ప్రారంభించడంతో పాటు 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని చెప్పారు.

సామాజిక న్యాయానికి తెలంగాణ దిక్సూచి :

బీసీ కులగణనతో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేయడం విప్లవాత్మక చర్యగా అభివర్ణించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్దేశించిన సామాజిక న్యాయ లక్ష్యానికి అనుగుణంగా తెలంగాణలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# సర్' ద్వారా దేశ జనాభాను ఈసీ తగ్గిస్తున్నది

- ఢిల్లీలో 47 లక్షల ఓటర్ల పేర్లు తొలగింపుపై ఆప్ అధినేత ఆగ్రహం
- 'సర్' పేరుతో ఓటర్లను తగ్గిస్తున్నారని ఎన్నికల సంఘంపై విమర్శలు
- 1.45 కోట్ల ఓటర్లలో 97.53 లక్షల పేర్లే ముసాయిదా జాబితాలో
- జనాభా పెరుగుదలపై ఆందోళన అవసరం లేదంటూ కేజ్రీవాల్ వ్యంగ్యాస్త్రాలు
- '140 కోట్లను 50 కోట్లకు తగ్గించే శక్తి సర్‌కే ఉంది' అంటూ ఎక్స్‌లో వ్యాఖ్య
- జూన్ 30 నుంచి ఆగస్టు 7 వరకు సాగిన ప్రత్యేక సవరణ ప్రక్రియ
- 67 శాతం ఓటర్ల వివరాలే డిజిటలైజ్ చేసినట్లు ఈసీ వెల్లడి
- ఢిల్లీ ఓటర్ల జాబితాపై రాజకీయ దుమారం రేపిన ఆప్ ఆరోపణలు



న్యూఢిల్లీ

ఓటర్ జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (సర్) ప్రక్రియ ద్వారా దేశ జనాభాను ఎన్నికల సంఘం (ఈసీ) తగ్గిస్తున్నదని ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. దీంతో జనాభా పెరుగుదల గురించి ప్రభుత్వం ఆందోళన చెందడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. (ూతీజఱఅఎ ఖవయితీఅఝుశ్రీ) ఢిల్లీ ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి 47 లక్షలకు పైగా ఓటర్ల పేర్లను ఈసీ తొలగించడంపై అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. దేశ రాజధానిలోని సుమారు 1.5 కోట్ల మంది ఓటర్లలో 47 లక్షల పేర్లు గల్లంతయ్యాయని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని పరోక్షంగా విమర్శించారు. 'జనాభా పెరుగుదల గురించి ప్రభుత్వం ఆందోళన చెందకూడదు. ఎందుకంటే 'సర్' ప్రక్రియ ద్వారా దేశ జనాభాను 140 కోట్ల నుంచి 50 కోట్లకు ఎన్నికల సంఘం తగ్గించగలదు' అని ఎక్స్ పోస్ట్‌లో మండిపడ్డారు.కాగా, ఢిల్లీ ముసాయిదా ఓటర్ల జాబితాను సోమవారం విడుదల చేశారు. గతంలో నమోదైన మొత్తం 1,45,10,299 మంది ఓటర్లలో 47,56,722 మంది పేర్లు తొలగించారు. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈ ముసాయిదా జాబితాలో 97,53,577 మంది ఓటర్ల వివరాలు ఉన్నాయి. ఢిల్లీలో జూన్ 30న ప్రారంభమైన 'సర్' ప్రక్రియ ఆగస్ట్ 7న ముగిసింది. ఢిల్లీలోని ఓటర్లలో సుమారు 67.18 శాతం మందికి సంబంధించిన వివరాల పత్రాలు సేకరించి డిజిటలైజ్ చేశారు.

# కృష్ణాజలాలపై సీఎం మౌనం..

మొదటి తరువాయి

తెలంగాణలో సాగునీటి కష్టాలు తీవ్రమవుతుంటే ఏపీ ప్రభుత్వం నీటి హక్కులపై దండెత్తి కృష్ణాజలాలను తరలిస్తున్నదని తెలిపారు. బీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీళ్లు లేక ఆయకట్టులు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, నాగార్జునసాగర్ కుడి కాలువ ఇప్పుడు వెలిగొండ ద్వారా ఏపీ ప్రభుత్వం నీటిని తరలిస్తున్నదని పేర్కొన్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ సహా తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేస్తున్నదని విమర్శించారు. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా నీళ్లను పొలాలకు మళ్లించాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి ఏపీకి పరోక్షంగా ఎందుకు సహకరిస్తున్నారని ప్రశ్నించారు. ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన కేఆర్ఎంబీ సైతం ప్రేక్షకపాత్ర వహించడం దుర్మార్గమని విమర్శించారు. తెలంగాణ నీటి హక్కులను ఎవరు కాపాడాలని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తక్షణమే స్పందించాలనీ, కేఆర్ఎంబీపై ఒత్తిడి తెచ్చి కృష్ణా బేసిన్‌లోని తెలంగాణ ప్రాజెక్టులను నింపి ఆయకట్టుకు నీటి సరఫరా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో ఆడబిడ్డల భద్రత ప్రశ్నార్థకం : హరీశ్‌రావు

రాష్ట్రంలో ఆడబిడ్డల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి టి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. గురుకులంలో చదివి పేదరికాన్ని జయించి నర్సుగా సేవలందిస్తున్న ఆడబిడ్డ దారుణహత్యకు గురికావడం తీవ్రంగా కలచివేసిందని సోమవారం ఎక్స్ ద్వారా ఆయన ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పాలనలో ఆస్తులకే కాకుండా ప్రజల ప్రాణాలకూ భద్రత లేకుండా పోయిందని తెలిపారు. మహిళలకు భద్రత కల్పించలేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హోం శాఖ నిర్వహించే నైతిక హక్కు ఉందా?అని ప్రశ్నించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలనీ, నిందితుడికి వెంటనే శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విపక్షం విఫలం

మొదటి తరువాయి

ఏర్పాటు చేయాలని, 7వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఎదురుగానే అన్ని విషయాలు చెబుతానని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు న్యాయం చేయాలని అనుకుంటే, నమ్మకం ఉంటే అసెంబ్లీకి కెసిఆర్ రావాలని ఆయన సూచించారు. 1,000 రోజుల్లో రూ.1.24 కోట్ల జీతం కెసిఆర్ తీసుకున్నారని, ప్రభు త్వ ఉద్యోగి ఏడాది పాటు విధులకు రాకపోతే డిస్మిస్ చేస్తారని, మరి కెసిఆర్‌ను ఏం చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత హోదాలో కెసిఆర్ భద్రత, వసతుల కోసం 21 కోట్లు రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని సిఎం తెలిపారు. పదేళ్లలో కెసిఆర్ ఏం చేశారో, 1,000 రోజుల్లో తాము ఏం చేశానో అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సిఎం సవాల్ విసిరారు. ఏనాడూ పదవిని దుర్వినియోగం చేయలేదని, చేయనని, తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ తాను ఒక్కడినేనని చెప్పి అధికారంలోకి రాగానే ఆ తర్వాత మొత్తం తన కుటుంబాన్ని దించి గుంపు మండలా జమ్మి మంది సొమ్ము తిన్నారని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దేశంలో ఎవరైనా ప్రతిపక్ష నాయకుడు 1,000 రోజులు బయటకు రాకుండా ఉన్నారా..? అని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రధాన ప్రతిపక్షం వైఫల్యం చెందిన రాష్ట్రం తెలంగాణ అని ఆయన ఆరోపించారు. మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం అంబర్‌పేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. నాకు, కెసిఆర్‌కు పోలిక లేదన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి కాగానే ఆయన కొడుకు, అల్లుడిని మంత్రిని చేశారని, తాను ముఖ్యమంత్రి కాగానే పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిని మంత్రులు చేశానన్నారు. తాను సిఎం అయితే వి.హనుమంతరావును ప్రభుత్వ సలహాదారుడిగా చేశానని, అనిల్ యాదవ్‌ను ఎంపి చేశానని, అద్దంకి దయాకర్‌ను ఎంఎల్సి చేశానని తెలిపారు. అప్పట్లో కేటీఆర్ వెంకట్ రామిరెడ్డిని ఎమ్మెల్యే చేస్తే, తాను అద్దంకి దయాకర్‌ను ఎమ్మెల్యే చేశానన్నారు. కెసిఆర్ తన కొడుకును వర్కింగ్ ప్రెసిడెంట్ చేస్తే, తాను బలహీన వర్గాల బిడ్డ మహేష్‌కుమార్‌గౌడ్‌ను పిసిసి అధ్యక్షుడిగా చేశానని ఆయన తెలిపారు. 1,000 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించానని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 1000 రోజుల్లో ఒక్కరోజైనా ప్రజలకు ఏం చేశారని కెసిఆర్‌ను ప్రశ్నించారు. మనవడు ఆస్పత్రికి వెళితే, బంధువులు ఎవరైనా చనిపోతే తప్ప బయటకు రాలేదని ఎద్దేవా చేశారు. కానీ తాను గంటినా సెలవు తీసుకోలేదన్నారు. ఉద్యోగ సంఘాల సమస్యలను అర్థం చేసుకుంటా ఉద్యోగ సంఘాల సమస్యలను తాను అర్థం చేసుకుంటానని, 32 నెలల్లో ఎప్పుడైనా 1వ తేదీన జీతాలు ఇవ్వకుండా ఆపామా? ఉద్యోగులు ఆలోచించాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. తుఫాన్ వచ్చినా, కరువు వచ్చినా ఒకటి తేదీనే జీతాలు పేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆనాడు ఎలా ఉంది, ఈనాడు ఎలా ఉందో ఉద్యోగులు ఆలోచించాలన్నారు. ఐదున్నర లక్షల మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఐదో తేదీనే జీతాలు ఇస్తున్నామని, గతంలో ఆరు నెలలకోసారి జీతాలు ఇచ్చేవారని గుర్తు చేశారు. రెండు నెలల్లో రూ.6 వేల కోట్ల రిటైర్‌మెంట్ బకాయిలను విడుదల చేశామని ఉద్యోగులు, వాళ్ల కుటుంబాలకు ఆరోగ్య భద్రత కార్డులను పునరుద్ధరించామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2023 డిసెంబర్ 7వ తేదీన సిఎంగా ప్రమాణ స్వీకారం చేసి సచివాలయం వెళ్లి సమీక్ష చేస్తే 11 లక్షల మంది ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదని అధికారులు చెప్పారన్నారు. ఆర్థిక పరిస్థితి పూర్తిగా దివాళా తీసిందని అధికారులు పేర్కొన్నారన్నారు. రూ.16 వేల కోట్ల మిగులుతో కాంగ్రెస్ పార్టీ కెటిఆర్‌కు తెలంగాణను అప్పగించిందని, ఏడాదికి రూ.6,500 కోట్లు వడ్డీ కింద చెల్లిస్తే సరిపోయేదని సిఎం తెలిపారు. తొమ్మిదిన్నర ఏళ్లలో ఒకే ఒక కుటుంబం 8 లక్షల 11 వేల కోట్ల అప్పుల్లో తెలంగాణను నిండా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 60 ఏళ్లలో 16 మంది ముఖ్యమంత్రులు 70 వేల కోట్ల అప్పు చేస్తే కెసిఆర్ ఒక్కరే తొమ్మిదిన్నర ఏళ్లలో ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేశారని, నెలకు రూ.7,500 కోట్లు అసలు, వడ్డీ చెల్లించాల్సి వస్తోందన్నారు. అంబర్‌పేటలో పదేకరాల్లో పేదలకు ఇళ్లు కట్టిస్తున్నామని సిఎం తెలిపారు.

# పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన

-మార్కాపురం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు

-హెలిప్యాడ్ వద్ద బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన

గుంటూరు రేంజ్ ఐ.జీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి మార్కాపురం జిల్లా ఎస్పీ





**మార్కాపురం,జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దోర్నాల మండలం, గంటావానిపాలెం వద్ద వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించామని ఎస్పీ తెలిపారు.హెలిప్యాడ్ వద్ద గుంటూరు రేంజ్ ఐ.జీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి మరియు మార్కాపురం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద ముఖ్యమంత్రి జలహారతి, పైలాన్ ఆవిష్కరించి, గేట్లు ద్వారా నీటిని విడుదల చేసి, ప్రజావేదికలో ముఖ్యమంత్రి పాల్గొని, అనంతరం విజయవంతంగా పర్యటనను ముగించి బయలుదేరారు. పర్యటనకు ముందు, హెలిప్యాడ్, వి.ఐ.పి. రూట్, హెలికాప్టర్ దిగే హెలిప్యాడ్ ప్రాంతం నుండి జల హారతి జరిగే ప్రదేశం,పైలన్, గేట్లు,ప్రజావేదిక ప్రదేశం మరియు పార్కింగ్ ప్రాంతాలను గుంటూరు రేంజ్ మరియు జిల్లా ఎస్పి సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. బందోబస్తు విజయవంతంగా పూర్తి చేసినందుకు జలహారతి,ప్రజా వేదిక, రూట్ మరియు ట్రాఫిక్, బందోబస్తు అధికారులు మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. పటిష్టమైన ప్రణాళికను రూపొందించుకుని విధులను నిర్వర్తిస్తే, ఏ కార్యక్రమం అయిన విజయవంతంగా నిర్వహించగలమని పేర్కొన్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతమైందని తెలిపారు. పర్యటనను విజయవంతంగా నిర్వహించిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ అభినందనలు తెలిపారు. అలాగే సహకరించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు మరియు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# టీవీకే-కాంగ్రెస్ మధ్య విబేధాలు..

ప్రధానిగా రాహుల్‌కు విజయ్ మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పట్టు

మద్దతు లేకుంటే మంత్రి పదవులకు రాజీనామా చేస్తామని హెచ్చరిక

విజయ్‌ను జాతీయ నాయకుడిగా ప్రొజెక్ట్ చేస్తున్న టీవీకే నేతలు

కూటమి బలంపై కాంగ్రెస్ వ్యాఖ్యలు.. రాజకీయంగా వేడెక్కిన తమిళనాడు




తమిళనాడులో విజయ్ ఆధ్వర్యంలోని టీవీకే కూటమి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ కూటమిలో కాంగ్రెస్ ప్రధాన భాగస్వామిగా ఉంది. అయితే, ఇప్పుడు ఈ కూటమిలో విబేధాలు చోటు చేసుకున్నాయి. ప్రధాని అభ్యర్థి విషయంలో కాంగ్రెస్, టీవీకే పార్టీల మధ్య వివాదం నడుస్తోంది. 2029లో ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీకి విజయ్ మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది.లేదంటే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి ఎస్.రాజేశ్ కుమార్ హెచ్చరించారు. తనతోపాటు పి.విశ్వనాథన్ కూడా మంత్రి పదవికి రాజీనామా చేస్తారని ఆయన అన్నారు. దీనికి కారణం ఉంది. 2029లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో విజయ్ ప్రధాని అభ్యర్థిగా ఉంటారంటూ టీవీకే నేతలు తమిళనాడులో ప్రచారం చేస్తున్నారు. విజయ్‌ను ప్రధాని అభ్యర్థిగా ఆ పార్టీ నేతలు బలపరుస్తున్నారు. పైగా ఇటీవల ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన సర్వేలో విజయ్‌న ప్రధాని అభ్యర్థిగా 9 శాతం మంది అంగీకరిస్తున్నట్లు వెల్లడైంది. దీంతో విజయ్‌కు మద్దతు పెరిగింది. ఇదే కాంగ్రెస్ పార్టీకి ఆగ్రహం తెప్పిస్తోంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అగ్రనేత అయిన రాహుల్ గాంధీకి ఉన్న ఇమేజ్ దృష్ట్యా 2029 ఎన్నికల్లో ఆయనే ప్రధాని అభ్యర్థి అని కాంగ్రెస్ ఎప్పటినుంచో ప్రచారం చేస్తోంది. దేశానికి కాబోయే ప్రధాని రాహులే అంటూ ఎప్పటినుంచో చెబుతోంది. అలాంటిది, తమిళనాడులో టీవీకే విజయ్‌ను ప్రధాని అభ్యర్థిగా చూపెడుతుండటంపై కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ వల్లే తమిళనాడులో విజయ్ సీఎం అయ్యారని, ఆయన ప్రభుత్వం ఏర్పాటు చేసుకోగలిగారని కాంగ్రెస్ అంటోంది. రాహుల్‌కు మద్దతు ఇవ్వకపోతే కూటమిలో కొనసాగబోమని, మంత్రి పదవులకు రాజీనామా చేస్తామని ఆ పార్టీ నేతలు హెచ్చరిస్తున్నారు.

# అమెరికా-కెనడా మధ్య వాణిజ్య యుద్ధం

కెనడా దారుణమైన దుర్వినియోగదారు

కెనడాలో ఉన్న కంపెనీలన్నీ అమెరికాకు వచ్చేయాలి

ట్రూత్‌లో ట్రంప్ వరుస పోస్టులు



వాషింగ్టన్,

అమెరికా-కెనడా మధ్య వాణిజ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు కెనడా ప్రధాని మార్క్ కార్నీ సహా ఇతర నేతలు గట్టిగా బదులు ఇస్తుండటంతో రెండు దేశాలు సంబంధాలు దిగజారుతున్నాయి. ఈ క్రమంలోనే ట్రంప్ మరోసారి ఆ దేశంపై విరుచుకుపడ్డారు. తమకు కెనడా నుంచి ఏమీ వద్దని పేర్కొన్న ఆయన తమ సుంకాలను తప్పించుకునేందుకు అక్కడి కంపెనీలన్నీ అమెరికాకు తరలివచ్చేయాలని సూచించారు. ఆ దేశం దారుణమైన దుర్వినియోగదారు అని మండిపడ్డారు. ఈ మేరకు ట్రూత్‌లో వరుస పోస్టులు పెట్టారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో నేను పోటీ చేస్తున్నానని ప్రకటించిన సమయంలోనే డెట్రాయిట్‌లోని కీలక ఫ్యాక్టరీని మూసివేయడానికి ఫోర్డ్ సిద్ధమైంది. ఎన్నికల్లో నేను ఆధిక్యంలోకి రావడంతో ఏం జరుగుతుందో చూద్దామని ఆ సంస్థ వేచి చూసింది. ఇప్పుడు నిరంతరాయంగా నడుస్తూ.. భారీగా లాభాలను ఆర్జిస్తోంది. జనరల్ మోటార్స్, ఇతర సంస్థల విషయంలో ఇలాంటి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. సుంకాల వల్లే ఇదంతా జరిగింది. మనకు కెనడియన్ కార్లు, పరికరాలు సహా ఏమీ వద్దు. కెనడాతో వాణిజ్యంలో అమెరికా ఏటా 60 బిలియన్ డాలర్లుకుపైగా నష్టపోతోంది. దశాబ్దాలుగా ఈ దోపిడీ జరుగుతోంది. ఏనాడో మననుంచి లాగేసుకున్న వ్యాపారాలన్నీ సుంకాలను తప్పించుకోవడానికి ఇప్పుడు అమెరికాకు బారులు తీరుతున్నాయి. కెనడా పట్ల కఠిన వైఖరిని అవలంబించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని ట్రంప్ విమర్శలు చేశారు. అమెరికా-కెనడా మధ్య వాణిజ్య ఒప్పందం చివరి నిమిషంలో రద్దయింది. అమెరికా ఇప్పటికే 50 శాతం సుంకాలతో విరుచుకుపడగా.. కెనడా సైతం అగ్రరాజ్యంపై తాజాగా ప్రతీకార సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. కెనడియన్ కార్లు, ట్రక్కులు, ఆటోమోటివ్ విడిభాగాలు, ఉక్కు దిగుమతులపై ట్రంప్ 50శాతం టారిఫ్‌లు విధించారు.----

# 30 ఏళ్ల కల సాకారం..

(మొదటి తరువాయి)





ప్రజా ప్రతినిధులపై స్వయంగా చల్లారు. అక్విడెక్టు వద్ద రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్విచ్ నొక్కి జలాలను దిగువకు వదిలారు.

**30 ఏళ్ల క్రితం భూమిపూజ.. నేడు ప్రారంభం**

వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తన జీవితంలో భావోద్వేగ సందర్భమని చంద్రబాబు పేర్కొన్నారు. 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా తానే ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేశానని, సరిగ్గా 30 ఏళ్ల తర్వాత 2026 ఆగస్టు 31న ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభిస్తున్నానని చెప్పారు. సీఎం మాట్లాడుతూ.. "ఆ రోజు చేసిన సంకల్పం.. ఈ రోజు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారింది. ఇది భగీరథ ప్రయత్నం. కొండలు అడ్డు వచ్చినా తొలిచి ముందుకు వెళ్లాం. కరువు నేలకు కృష్ణమ్మను తీసుకొచ్చాం. శ్రీశైలం మల్లన్న సన్నిధి నుంచి బయలుదేరిన కృష్ణమ్మ.. మార్కాపురం చెన్నకేశవుడు కొలువైన నేలకు జలహారతి ఇస్తోంది. ప్రజలు ఇచ్చిన తీర్పుతోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించుకుని జల సిరులతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు తొడిగాం. వెలిగొండ బంగారు కొండ అవుతుంది. ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. మాట ఇచ్చాం.. ప్రాజెక్టు పూర్తి చేసి కృష్ణమ్మను తరలించాం. ఇక సంపద సృష్టిస్తాం. మార్కాపురం గడ్డకు, కరువుతో పోరాడిన రైతన్నలకు, ఫ్లోరైడ్ బాధలు భరించిన కుటుంబాలకు, నీటి కోసం ఎదురు చూసి అలసిపోయిన తరాలకు కృష్ణా జలాలతో కొత్త ఊపిరి ఇస్తున్నాం."అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**నిర్వాసితుల త్యాగాలకు పాదాభివందనం**

వెలిగొండ ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు, గ్రామాలను త్యాగం చేసిన 11 గ్రామాల ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని సీఎం అన్నారు. రైతుల త్యాగం లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. "ప్రాజెక్టు వల్ల లబ్ధి పొందేవారు ఎంత సంతోషంగా ఉంటారో.. నిర్వాసితులు కూడా అంతే సంతోషంగా ఉండాలి. కేవలం 48 రోజుల్లో 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారం అందించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నిర్వాసితుల బాధలు, అవసరాలను గుర్తించి అదనంగా మరో రూ.169 కోట్లు చెల్లిస్తున్నాం. కటాఫ్ తేదీని పెంచి 18 ఏళ్లు నిండిన యువతకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున అందించాం. రూ.10,200 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టులో ఇప్పటివరకు రూ.7,983 కోట్లు ఖర్చు చేసి మొదటి దశను పూర్తి చేశాం. 18.8 కిలోమీటర్ల మేర జంట సొరంగాలు, 21.8 కిలోమీటర్ల ఫీడర్ కాలువల పనులు పూర్తి అయ్యాయి. తొలిదశలో భాగంగా నల్లమల సాగర్‌కు 10.70 టీఎంసీల నీటిని తరలిస్తాం. 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందుతుంది.

ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 30 మండలాల్లో సాగు త్రాగు నీరు వెలిగొండ పూర్తయితే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 30 మండలాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 3.36 లక్షల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 84 వేల ఎకరాలు, కడప జిల్లాలో 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. తీగలేరు కాలువ కింద 62 వేల ఎకరాలు, గొట్టిపడియ కాలువ కింద 9,500 ఎకరాలు, తూర్పు ప్రధాన కాల్వ కింద 3.70 లక్షల ఎకరాల ఆయకట్టు సుస్థిరం అవుతుంది. కృష్ణమ్మ రాకతో పశ్చిమ ప్రకాశంలో ఫ్లోరైడ్ అనే పదం గత చరిత్రగా మిగిలిపోతుంది. వెలిగొండ అంటే ఫ్లోరైడ్ కష్టాలకు ముగింపు. కరువు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర." అని ముఖ్యమంత్రి అభివర్ణించారు.

Journalist dairy

మంగళవారం
1-09-2026

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# ప్రభుత్వ పథకాలపై అపోహాలు వద్దు..

**-పతిపక్షాలకు పని పాట లేదు..**
**-ప్రజలు అనవసరమైన ఆందోళనలకు గురికావద్దు**
**-కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం సహాయనిది ఎట్టి పరిస్థితుల్లో ఆగవు**
**-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రూ. 50 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 31 (జర్నలిస్ట్ డైరీ) :** పనీపాటా లేని ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని, ప్రభుత్వ పథకాలు అన్ని కూడా అమలు అవుతాయని ఎట్టి పరిస్థితుల్లో ఆగవని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో 150 మంది లబ్ధిదారులకు రూ. 50 లక్షల లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను సోమవారం ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, సీఎం సహాయనిది చెక్కులను ఎట్టి పరిస్థితుల్లో ఆపబోమని అన్నారు. ప్రతిపక్షాలు కావాలని ప్రజలను తప్పుతో పట్టించి అధికార పార్టీని బదనాం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకాల నిర్వహణలో లోపాలు గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయని అలాంటి లోపాలకు అతీతంగా పథకాలను చట్టబద్ధంగా అమలు చేస్తామని ఆయన వెల్లడించారు. నిరుపేదలను ఆదుకునేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి మంచి మంచి పథకాలను రూపొందించారని, వాటిని అమలులోకి తెచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్ లతో కలిసి ఆయన చెక్కులు పంపిణీ చేశారు. కౌన్సిలర్లు మురళీమోహన్ (అప్పి), కొప్పునూరు ప్రవీణ్, జమ్రుద్ ఖాన్, దంగు శ్రీనివాస్ యాదవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ ఆలయ వార్షికోత్సవంలో ఘనంగా పాల్గొన్న ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 31 (జర్నలిస్ట్ డైరీ) :** హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ లో గల శ్రీ శ్రీ శ్రీ ఆదిశక్తి పోచమ్మ తల్లి మరియు శ్రీ కనక దుర్గా అమ్మవారు, శ్రీ భవానీ శంకర నాగరాజ సహిత నవగ్రహ దేవాలయము షష్టమ దశ 16 వ,వార్షికోత్సవ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వేంకటకృష్ణ రత్నాకరరావు, తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పియేసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ ఆదిశక్తి పోచమ్మ తల్లి మరియు శ్రీ కనక దుర్గా అమ్మవారు, శ్రీ భవానీ శంకర నాగరాజ సహిత నవగ్రహ దేవాలయము షష్టమ దశ 16 వ,వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరి పై ఉండాలని మనసారా కోరుకున్నాను అని, పద్మ పురాణం అనుసరించి జగన్మాత చండికా పరమేశ్వరి ఆరాధన ఎక్కడ జరుగుతుందో ఆ ప్రాంతం సస్యశ్యామలంగా అలరారుతుంది అని , ఆ అమ్మ కరుణా కటాక్ష వీక్షణలు మనందరి పై ఉండాలని తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్త శ్రీమతి బొందల పాటి లక్ష్మీ రాజ్యం, వేంకట కృష్ణ రత్నాకరరావు. మరియు రమ్య, శ్రీనివాస చక్రవర్తి , సౌమ్య , వెంకట కిషన్, నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, లక్ష్మారెడ్డి, నాయి నేని చంద్రకాంత్ రావు, వెంకటేశ్వర రావు, దామోదర్ రెడ్డి, కృష్ణ ముదిరాజు, వెంకట్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండ్ ఎంప్లాయిస్ కాలనీ పార్క్ లో జరిగిన వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో పాల్గొన్న గాంధీ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 31 (జర్నలిస్ట్ డైరీ) :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆలిండ్ ఎంప్లాయిస్ కాలనీ పార్క్ లో జరిగిన వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా కాలనీలలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఐఏఎస్ అధికారి జి. సృజన, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మలెంపాటి, డీసీ శ్రీ సేవా ఇస్లావత్ , మరియు సీఎంసీ పలు విభాగాల అధికారులు , కాలనీల రేసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సమీక్షా సమావేశం జరిపిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా మసీదు బండ, శ్రీరామ్ నగర్ వార్డు ల పరిధిలోని కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సీఎంసీ అధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించుకోవడం జరిగినది.కాలనీల వాసులు పలు సమస్యలను మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులను కమిషనర్ దృష్టికి , నా దృష్టికి తీసుకురావడం జరిగినది అని తెలియచేసారు. కాలనీల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని, పనులలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని తెలియచేసారు.

మసీదు బండ మరియు శ్రీరామ్ నగర్ డివిజన్ల పరిధి లోని రోడ్లు, డ్రైనేజీ , విధి దీపాలు, మంచి నీటి వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని, పార్క్ లను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో సుందర శోభిత వనంలు గా తీర్చిదిద్దుతామని, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేస్తామని , పిల్లలు, వృద్ధులు సేద తీరడానికి అనువుగా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తామని, కాలనీలలో ప్రజలకు చక్కటి ఆహ్లాదకమైన , ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలియచేసారు అదేవిధంగామసీదు బండ మరియు శ్రీరామ్ నగర్ డివిజన్ల పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, సీసీ రోడ్ల కు నిదులు మంజూరి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా మిగిలిపోయిన నాలల విస్తరణ పనులు చేపట్టాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, పార్క్ ల అభివృద్ధి మరియు సుందరీకరణ చేపట్టాలని, పనులలో ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కాలనీ లో పార్క్ లను అభివృద్ధి చేయాలని , ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది.

ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేస్తామని, మసీదు బండ, శ్రీరామ్ నగర్ వార్డ్ ల ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ షేక్తుల కృషి చేస్తానని తెలియచేసారు. ప్రతి కాలనీలో ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, వర్షపు నీటి ని ఒడిసి పట్టుకోవాలని, ఇంటి ఆవరణ ప్రాంతంలో ఇంకుడు గుంత ను ఏర్పాటు చేసుకొని ప్రతి కాలనీ కి ఆదర్శంగా నిలవాలని ఒక సామాజిక బాధ్యత గా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని , మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి చేత పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య ఆటో సిబ్బందికి అందచేయాలని, పారిశుధ్య సిబ్బంది కాలనీలలో పేరుకుపోయిన చెత్త చెదరం , మట్టి కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలని, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంను అందించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు. టౌన్ ప్లానింగ్ విభాగం, జలమండలి విభాగం మరియు నాయకులు , కార్యకర్తలు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**-మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
**-పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ సన్మానం**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 31 (జర్నలిస్ట్ డైరీ) :** షాద్‌నగర్ పట్టణంలోని కేకేఆర్ గార్డెన్స్లోన్లూ పాపిరెడ్డిగూడ పాఠశాల +ఎవీ శ్రీ కొప్పునూరి శ్రీశైలం పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన అభినందన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గారిని ఘనంగా సన్మానించి, ఆయన అందించిన విద్యా సేవలను కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, ఉపాధ్యాయులు , శ్రేయోభిలాషులు పాల్గొని శ్రీశైలం గారికి అభినందనలు తెలిపారు.

## తక్కువ బడ్జెట్‌తో నాణ్యమైన ఇంటీరియర్ సేవలను అందించానే ఆలోచన అభినందనీయం

**- బడ్జెట్ ఫ్రెండ్లీ ఇంటీరియర్ ఆఫీస్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి.**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 31 (జర్నలిస్ట్ డైరీ) :** షాద్ నగర్ పట్టణంలో అయ్యప్ప కాలనీలో మహేష్ బండ ఏర్పాటు చేసిన బడ్జెట్ ఫ్రెండ్లీ ఇంటీరియర్ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి కాలంలో ఇళ్లు, కార్యాలయాలకు అందమైన ఇంటీరియర్ డిజైనింగ్ అనేది ఒక ముఖ్యమైన అవసరంగా మారిందని పేర్కొన్నారు. సామాన్యులకు,మధ్యతరగతి వర్గాలకు సైతం అందుబాటులో ఉండేలా తక్కువ బడ్జెట్‌తో నాణ్యమైన ఇంటీరియర్ సేవలను అందించేందుకు ఇలాంటి ఆఫీస్‌లను ప్రారంభించడం అభినందనీయమన్నారు. స్థానిక యువత ఇటువంటి సరికొత్త వ్యాపార రంగాల్లోకి అడుగుపెట్టడం సంతోషకరమని, నూతన కార్యాలయ నిర్వాహకులకు ఆయన తన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్ బిఎస్ సుధీర్, అనిత రఘునాథ్ యాదవ్,మాజీ కౌన్సిలర్లు చింటూ ప్రతాపరెడ్డి,ఈశ్వర్ రాజు,నందకిషోర్,మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి, పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

**-బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**
**-రాంనగర్ కాలనీలో ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి, పోచమ్మ తల్లి మహోత్సవం**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 31 (జర్నలిస్ట్ డైరీ) :** షాద్‌నగర్ పట్టణంలోని రాంనగర్ కాలనీలో శ్రీ ఆంజనేయ స్వామి, పోచమ్మ తల్లి ధ్వజారోహణ మరియు బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారంగా రూ.50,000 విరాళాన్ని రవీందర్ యాదవ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాంనగర్ కాలనీపై శ్రీ ఆంజనేయ స్వామి, పోచమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, కాలనీ ప్రజలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వాణి పాండురంగారెడ్డి, వసంత శ్రీనివాస్, శారద శేఖర్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), ఎస్పీ శివ, సర్పంచ్ వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్, వెంకట్రాం రెడ్డి, కానుగు అంతయ్య, నందకిషోర్, జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, రవి యాదవ్, శ్రీపాల్ రెడ్డి, బాలాజీ, ఆనంద్, బాలు యాదవ్, సంతోష్, భువనేశ్వర్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, శివ, రాము నాయక్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ వరప్రసాద్ కి బిజెపి నాయకుల ఘన స్వాగతం...



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 31 (జర్నలిస్ట్ డైరీ) :** కొందుర్గు మండలానికి నూతనంగా విచ్చేసిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బిఎస్-ఎస్ వరప్రసాద్ గారిని బీజేపీ కొందుర్గు మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఎస్ఐ వరప్రసాద్ గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొందుర్గు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంలో ఆయన విజయవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, చట్టాన్ని గౌరవించే ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పిస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంలో పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ నాయకులు మంగనగారి బలవంత్ రెడ్డి, పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్, నాయకులు గుండేటి శివారెడ్డి, లక్ష్మయ్య గౌడ్, కార్తిక్ యాదవ్, చందు ముదిరాజ్, గోపి నర్సింలు, రఘునాథ్ రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

**- సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 31 (జర్నలిస్ట్ డైరీ) :** అర్హులైన పేదలకు రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు, అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టా సర్టిఫికెట్లను వెంటనే అందజేయాలని కోరుతూ ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సిపిఎం పార్టీ షాద్నగర్ పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ పార్టీ శ్రేణులతో కలిసి పలు సమస్యలను
ఫరూక్‌నగర్ మండల పంచాయతీ రాజ్ మరియు మున్సిపల్ రెవెన్యూ అధికారులను కలిసి విన్నవించారు షాద్నగర్ మున్సిపల్ ఫరూక్నగర్ మండల పరిధిలో అనేకమంది పేద, నిరుపేద కుటుంబాలు సొంత ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో అర్హులైన



పేద కుటుంబాలను గుర్తించి, వారికి ఇళ్లను మంజూరు చేయాల్సిన అవసరం ఉందని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు
అదేవిధంగా గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు అర్హత పొందిన లబ్ధిదారులకు ఇప్పటివరకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని . అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పట్టా సర్టిఫికెట్లను ఎలాంటి రాజకీయ జాప్యం లేకుండా వెంటనే అందజేయాలని కోరుతున్నాము

**డిమాండ్లు:**

1 అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను రెండో విడతలో మంజూరు చేయాలి.
2 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు అర్హులైన లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లను వెంటనే అందజేయాలి.
3 అర్హులైన పేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా న్యాయం చేయాలి.
4 ప్రజా పంపిణీ వ్యవస్థ (రాణూ) ద్వారా 14 రకాల రేషన్ సరుకులను అర్హులైన ప్రతి కుటుంబానికి క్రమం తప్పకుండా పంపిణీ చేయాలి
5 అర్హత కలిగిన వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లను వెంటనే మంజూరు చేసి, అందజేయాలి.
6. డబుల్ బెడ్ ఇండ్లలో మంచినీటి సమస్యను పరిష్కరించారు అదేవిధంగా అక్కడ చెత్త దుర్వాసన తొలగించాలి
7. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు
8. ప్రభుత్వ హాస్టళ్లకు సొంత హాస్టలను నిర్మాణం చేపట్టాలన్నారు

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు లక్ష్మి అంజమ్మ పార్వతమ్మ షకీలా బేగం బాలరాజు సి రాజు తదితరులు పాల్గొన్నారు

## దైవ చింతనతోనే సమాజంలో శాంతి లభిస్తుంది

**-ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**-రామ్ నగర్ కాలనీలో బొడ్రాయి మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం**

**-ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 31(జర్నలిస్ట్ డైరీ) :** షాద్ నగర్ పట్టణంలో రామ్ నగర్ కాలనీలో బొడ్రాయి మరియు పోచమ్మ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. దైవచింతనతోనే సమాజంలో శాంతి లభిస్తుందని కాలనీ ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, బొడ్రాయి పండుగలు ప్రజలలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వాణి పాండురంగా రెడ్డి,బీఎస్ సుధీర్,మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్,చింటు ప్రతాప్ రెడ్డి,ఈశ్వర్ రాజు,చిన్న యాదగిరి, పాలమూకుల చెన్నయ్య, మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ,బీ ఆర్ ఎస్ నాయకులు బాలక్రిష్ణ,బాల్ రాజ్,లడ్డు(ఇబ్రహీం),శ్రీను,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆద్యంతం పారదర్శకత.. లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం..

**-హైదరాబాద్ మహానగరంలో నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తూ, వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ టవర్స్..**

**-అర్హతే ప్రామాణికంగా, కుల,మత,రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా లక్కీడ్రా ద్వార లబ్ధిదారుల ఎంపిక, పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 31 (జర్నలిస్ట్ డైరీ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇందిరమ్మ టవర్స్ ఫ్లాట్ల కోసం గచ్చిబౌలి లోని నిర్మిత కేంద్రంలో జరిగిన లక్కీడ్రా ఎంపికైన గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ నగర్ కి చెందిన 9 మంది లబ్ధిదారులు పియేసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎంపికైన లబ్ధిదారులను ప్రత్యేకంగా అభినందించిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.
ఈ సందర్భంగా లక్కీ డ్రా లో ఎంపికైన లబ్ధిదారులు మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉంది అని, మా స్వంతింటి కళ నెరవేరింది అని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, పియేసి చైర్మన్ గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.
ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ మన శేరిలింగంపల్లి నియోజకవర్గంకు ఇందిరమ్మ టవర్స్ లో 480 ప్లాట్లకు గాను లాటరీ ద్వారా డ్రా తీసి ఎంపిక చేసినట్లు , ఎంపికైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు, గౌరవ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, నా



తరుపున , లబ్ధిదారుల తరుపున, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం అని,రాజ చైర్మన్ గాంధీ గారు తెలియచేశారు.
లక్కీ డ్రా ద్వార 480 ప్లాట్ల కేటాయింపు లో నిర్దేశించిన రిజర్వేషన్ విధానం
ఎస్సీ -14% -67 ప్లాట్లు
ఎస్టీ - 5% -24 ప్లాట్లు
బీసీ - 16%. -77 ప్లాట్లు
జనరల్ -50% -240 ప్లాట్లు
ప్రభుత్వ/ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు -10% -48 ప్లాట్లుదివ్యాంగులు -5% - 24 ప్లాట్లు
లక్కీడ్రా పూర్తయిన తర్వాత లబ్ధిదారుల తుది ఎంపిక జరుగుతుంది, అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారు. ఆ తర్వాత కేవలం 3--4 రోజుల్లోనే టవర్స్ నిర్మాణ పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంలో ఉన్నప్పుడు ఎంపికైనా లబ్ధిదారులు ఎప్పుడైనా వెళ్లి చూసుకోవచ్చు.. నాణ్యతపై లబ్ధిదారులకు పూర్తి హక్కు ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 13న కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన చేయగా...15 రోజుల రికార్డు సమయంలోనే 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి టెండర్లు పిలవడం, మరోవైపు లబ్ధిదారుల ఎంపిక కోసం లక్కీడ్రా నిర్వహించడం అనేది పేదలకు అందించే ఇండ్ల విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధికి నిదర్శనం. ఎకరం వందల కోట్లు విలువ చేసే ప్రాంతాల్లోనూ పేద కుటుంబాలు గౌరవంగా జీవించాలి..ప్రభుత్వానికి పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా సొంత ఇంటిని అందించడం ముఖ్యం అని తెలియచేశారు.
క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం హైదరాబాద్ గృహ నిర్మాణ రంగంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది.హైదరాబాద్ మహానగరంలో ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల కలను సాకారం చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేస్తోంది అని తెలియచేశారు.ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులకు అందించే ఇళ్లు సౌకర్యవంతంగా, ఆధునిక ప్రమాణాలతో నిర్మించనున్నాం. ప్రతిపాదిత ఇంటిలో ఒక బెడ్‌రూమ్, హాల్, కిచెన్‌తో కలిపి సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణం ఉంటుంది అని,రాజ చైర్మన్ గాంధీ గారు తెలియచేశారు.
ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న ఈ ఇళ్లలో లబ్ధిదారుడి పేరుతో అన్‌డివైడెడ్ షేర్ కింద సుమారు 20 నుంచి 25 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది.హైదరాబాద్ నగరం నడిబొడ్డున పేదవాడి ఇంటికి పునాది వేయడం అంటే కేవలం ఒక భవనం నిర్మించడం కాదు.. ఒక కుటుంబానికి భద్రత, ఒక తరానికి భరోసా, పేదవాడికి గౌరవంతో కూడిన జీవితం అందించడమే. హైదరాబాద్‌లో భూముల ధరలు ఆకాశాన్ని తాకుతున్న నేపథ్యంలో నగరంలోనే సొంత ఇల్లు కావాలనే పేదల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతుంది

## నూతన బాధ్యతతో గ్రామాభివృద్ధికి కృషి: నరేందర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం ( ఆగస్ట్ 31) జర్నలిస్ట్ డైరీ.** తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ సర్పంచుల ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఏనుగు నరేందర్ రెడ్డి నియమితులైన సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని పలు గ్రామాల సర్పంచులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏనుగు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, అందరి సహకారంతో రంగారెడ్డి జిల్లా పరిధిలోని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. గ్రామాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.
తన ఎన్నికకు సహకరించిన బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి లకు సోమవారం పలు గ్రామాల సర్పంచులతో కలిసి మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలను నిర్ణీత గడువులో సత్వరమే పరిష్కరించాలి

**-బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్**

**బాపట్ల, జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశించారు. ఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జీదారుల వినతులను జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఎల్. సుధాకర్, రేపల్లె డీఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్ స్వయంగా స్వీకరించారు. అత్తారింటి వేధింపులు, ఆర్థిక పరమైన మోసాలు, స్థల వివాదాలు తదితర సమస్యలపై 54 మంది అర్జీదారులు తమ



విన్నపాలను అందజేశారు.ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి, త్వరితగతిన నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అర్జీదారుల సమస్యల పరిష్కారానికి



తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పీజీఆర్ఎస్ విభాగానికి పంపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, ఎస్.ఐ లక్ష్మి రాజ్యం తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కాపురంలోనూ 2028 కృష్ణా పుష్కరాలు..

## -సీఎం చంద్రబాబు

**దోర్నాల, మార్కాపురం, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** వెలిగొండ ప్రాజెక్టు మొత్తం పూర్తికావడానికి మరో రూ.1,900 కోట్ల పనులు చేయాల్సి ఉందని చంద్రబాబు తెలిపారు. వెలిగొండ ఫేజ్-2ను కూడా 2028 నాటికి పూర్తి చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామని, రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌లో మార్కాపురాన్ని భాగం చేశామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేయడమే ఎన్డీఏ విధానమని, రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి సాధిస్తామని స్పష్టం చేశారు. దేశం ఎదుర్కొంటున్న నీటి సమస్యలకు నదుల అనుసంధానమే పరిష్కారమని చంద్రబాబు



అన్నారు. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని, 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లికి తరలిస్తున్నామని, తదుపరి వంశధార వరకూ తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దక్షిణ భారతదేశంలో గోదావరి-కావేరి అనుసంధానం జరగాలని, మహానది-గంగానదులను అనుసంధానిస్తే దేశం సుభిక్షంగా మారుతుందని ఆకాంక్షించారు. వచ్చే మూడేళ్లలో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేలా ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని చెప్పారు. ప్రతి వర్షపు నీటి చుక్కను పొదుపు చేసి భూగర్భజలంగా మార్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 2028లో జరిగే కృష్ణా పుష్కరాలను మార్కాపురంలోనూ వైభవంగా నిర్వహించుకుందామని చంద్రబాబు అన్నారు. గోదావరి జలాలు నల్లమల సాగర్ వరకూ రావాలని, అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని తెలిపారు. ఓట్లు ఆశించి కాదు.. మార్పు ఆశించి పనిచేస్తున్నామని.. ఎన్నికల కోసం కాదు.. ప్రజల జీవితాలను మార్చేందుకు, భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు.

# వెలిగొండకు 2019లో గ్రహణం.. 2024లో విముక్తి

## -ముఖ్యమంత్రి చంద్రబాబు







**దోర్నాల,మార్కాపురం, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** "2019లో గొడ్డలి పార్టీ అధికారంలోకి రావడంతో వెలిగొండ ప్రాజెక్టుకు గ్రహణం పట్టింది. విలువైన నిర్మాణ కాలాన్ని వృథా చేశారు. నిర్వాసితుల కోసం జీవో ఇచ్చి అరకొరగా చెల్లింపులు చేశారు. ఎన్నికలకు నెల రోజుల ముందు ప్రాజెక్టును పూర్తి చేశామని చెప్పడం, రూ.4 వేల కోట్ల పనులు పెండింగ్‌లో ఉండగానే జాతికి అంకితం చేశామని ప్రకటించడం ప్రజలను మోసం చేయడమే. ఫేక్ డ్రామాలు, సినిమా సెట్టింగులతో ప్రజల్ని, రైతుల్ని మోసం చేసిన వ్యక్తుల్ని ఏం చేయాలి. రెండు సొరంగాలు మొత్తం తిరిగానని చెప్పుకుంటున్న వ్యక్తులు ఈ ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎందుకు ఇవ్వలేదు. పనులు చేసేశామని చెప్పి బుకాయించటం తప్పు. ఫేక్ మాటలు చెప్పే వ్యక్తుల్ని, మోసం చేసిన వారి గురించి ఈ ప్రాంత ప్రజలు నిలదీయాలి. గొడ్డలి పార్టీ హయాంలో సొరంగాల్లో టీబీఎం యంత్రం ఇరుక్కు పోవడంతో పనులు పూర్తికాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే సమస్యలను పరిష్కరించి పనులు పూర్తి చేసి ఇప్పుడు కృష్ణా జలాలను అందించింది. చరిత్రను ఎవరూ తిరగ రాయలేరు. ఫేక్ ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొడతాం. చెడును ఖండించాలి. మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ఉండాలి."అని సీఎం వ్యాఖ్యానించారు

# మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

**-బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**
**-పల్లె సంస్కృతి ప్రతిబింబించేలా కోనాయిపల్లి బోనాల వేడుకలు**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 31 (జర్నలిస్ట్ డైరీ) :** కేశంపేట మండలం కోనాయిపల్లి గ్రామంలో బోనాల పండుగ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. గ్రామంలో నెలకొన్న పండుగ సందడి, భక్తుల కోలాహలం మధ్య నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన.. బోనాల పండుగకు ఉన్న విశిష్టతను, తెలంగాణ పల్లె సంస్కృతిలో ఇలాంటి సంప్రదాయ వేడుకల ప్రాధాన్యతను గుర్తు చేశారు. తరతరాలుగా కొనసాగుతున్న గ్రామీణ ఆచారాలు, సంప్రదాయాలను కాపాడుకుంటూ పండుగలను ఐక్యతతో నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. బోనాల సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించగా, గ్రామంలో



పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ గ్రామ ప్రజలతో ఆప్యాయంగా మమేకమై, ఉత్సవాల విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పర్వత్ రెడ్డి, సర్పంచులు సొప్పరి ధనలక్ష్మి రామకృష్ణ, మంజుల జంగయ్య, వేణుగోపాల్, రమేష్ యాదవ్, మాజీ సర్పంచులు శ్రీశైలం గౌడ్, నవీన్ కుమార్, తిర్మల్రెడ్డి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, వెంకటయ్య, బాలరాజు గౌడ్, బీరప్ప, జగన్, నాయకులు దర్శన్, ప్రమోద్ కుమార్ రెడ్డి, షకీల్, జంగారెడ్డి, ధన్ రాజ్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, జమాల్ ఖాన్, ప్రేమ్ కుమార్ గౌడ్, రాజు, సాజిద్, నరేందర్, నరేష్ యాదవ్, చిన్న రాథోడ్, ప్రవీణ్, రామకృష్ణ, కృష్ణ యాదవ్, సుధాకర్, యాదగిరి యాదవ్, మహేష్, మల్లేష్, యాదయ్య, రవి నాయక్, బైకని శేఖర్, శ్రీను, సంతోష్, శ్రీశైలం, వెంకటేష్, కార్తీక్, భాస్కర్ నాయక్, రమేష్, సలీం, నగేష్, చెన్నయ్య, అనిల్, దీప్లా, అరవింద్, స్థానికులు ఉప సర్పంచ్ హనుమంత్ నాయక్, వార్డు సభ్యులు రంగు నర్సింహ, బర్కం రామక్రిష్ణ, చిత్రమోని శ్రీలత రాజు, మరియు భారత రాష్ట్ర సమితి నాయకులు ఉలుగొండ లక్ష్మణ్, గోపి రాము, రంగు శ్రీకాంత్, సొప్పరి అజయ్, సొప్పరి నరేందర్, డిల్లి చంద్ర శేఖర్,సోమరాజు మహేష్, గుండెమోని కృష్ణ, బర్కం మహిపాల్, కాకర్ల సునీల్, చిత్రమోని చెన్నయ్య, సొప్పరి సురేష్, బర్కం గోపాల్, పొనమోని నర్సింహ, బర్కం రామస్వామి, బయ్య సురేష్, పినమోని శివ మరియు గ్రామ యువకులు, పెద్దలు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# సంప్రదాయ పంచెకట్టుతో ఉల్లాసంగా సీఎం చంద్రబాబు







**దోర్నాల, మార్కాపురం, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** తెలుగు సంప్రదాయ పంచె కట్టుతో వెలిగొండ సొరంగాల ద్వారా వచ్చిన కృష్ణా జలాలకు జల హారతి ఇచ్చారు. కృష్ణా జలాలు పసుపు కుంకుమలు చల్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పవిత్ర జలాలను మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులపై చల్లి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఫీడర్ కాలువ వద్ద కృష్ణమ్మ ప్రవాహానికి ముఖ్యమంత్రి సాష్టాంగ నమస్కారం చేశారు. సంప్రదాయ నృత్యాలతో కృష్ణా జలాలకు గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. బహిరంగ సభా వేదికపై ఏర్పాటు చేసిన ర్యాంపుపై కండువా తిప్పుతూ రైతులకూ, ప్రజలకూ ముఖ్యమంత్రి అభివాదం చేశారు. దివంగత పూలసుబ్బయ్య కుటుంబ సభ్యుల్ని ఆత్మీయంగా పలకరించి సన్మానించారు. ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు పనిచేసిన అధికారులు, ఉద్యోగాలు, జల వనరుల శాఖ మంత్రి రామానాయుడును సీఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పి. నారాయణ, కందుల దుర్గేష్, కొలుసు పార్థసారథి, అనగాని సత్యప్రసాద్, గుమ్మిడి సంధ్యారాణి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సహా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# అర్జీదారుల్లో భరోసా నింపాలి...

**-ప్రతి ఒక్కరికీ ప్రతి శాఖా జిల్లా కార్యాలయం నుండి ఫోన్ కాల్:**
**-ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు**
**-'మీకోసం' వినతుల పరిష్కారానికి అత్యున్నత ప్రాధాన్యమివ్వాలి**
**-అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

**ఒంగోలు, ప్రకాశం బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' ద్వారా ప్రజల నుంచి స్వీకరించే ప్రతి అర్జీకి అత్యున్నత ప్రాధాన్యమిచ్చి, వేగవంతంగా మరియు నాణ్యమైన పరిష్కారం చూపాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు స్పష్టం చేశారు. సోమవారం ఒంగోలులోని ప్రకాశం భవనంలో నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ పి. వెంకట రమణలతో కలిసి ఆయన ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 191 అర్జీలు నమోదయ్యాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వస్తున్న వినతుల పట్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా నమోదైనవి, నేరుగా కలెక్టరేట్‌లో అందజేసినవి, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చినవి, మండల స్థాయి వినతులు మరియు 'పల్లె నిద్ర' వంటి ప్రత్యేక కార్యక్రమాలలో వచ్చిన ప్రతి ఒక్క అర్జీపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి అర్జీదారునికి జిల్లా కార్యాలయం నుండే స్వయంగా ఫోన్ చేసి, అర్జీ నమోదైన వివరాలను





తెలియజేస్తూ, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని స్పష్టమైన భరోసా కల్పించే ప్రక్రియను జిల్లా అధికారులు తక్షణమే ప్రారంభించాలన్నారు .కేవలం కింది స్థాయి సిబ్బంది ఇచ్చే నివేదికలపైనే ఆధారపడకుండా, జిల్లా స్థాయి అధికారులు స్వయంగా గ్రామాల్లో పర్యటించాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యల తీవ్రతను స్వయంగా పరిశీలించి, వాటిని త్వరితగతిన గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీలను కేవలం సాంకేతికంగా ముగించడం కాకుండా, ప్రభుత్వం నిర్దేశించిన కాలపరిమితిలోగా నాణ్యమైన మరియు సహేతుకమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ఒకవేళ ఏవైనా కారణాల వల్ల తమ స్థాయిలో పరిష్కరించలేని పరిస్థితి ఉంటే, దానికి గల స్పష్టమైన కారణాలను అర్జీదారులకు వివరించి అవగాహన కల్పించాలన్నారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐ.వి.ఆర్.ఎస్. ఫోన్ కాల్స్ సర్వేలో ప్రజల నుంచి అత్యుత్తమ సానుకూల అభిప్రాయం లభించేలా అధికారులు చురుగ్గా పనిచేయాలని, రీ-ఓపెన్ అయ్యే అర్జీలను ప్రత్యేకంగా సమీక్షించి సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని తెలిపారు. శాఖాపరంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల అమలును నిరంతరం పరిశీలిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.?ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి, మరియు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నేడు మిడ్జిల్ మండలంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**మిడ్జిల్, ఆగస్టు 31, జర్నలిస్ట్ డైరీ :** జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మిడ్జిల్ మండలంలో పర్యటించి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు. మండలంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేయనున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గౌస్ పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.

# నెల్లూరులో దారుణం...

**-రౌడీషీటర్‌ను రాళ్లతో కొట్టి చంపేశారు**
**-నెల్లూరు ఆర్టీఓ కార్యాలయం వద్ద రౌడీషీటర్ సాయి తేజ హత్య**
**-ఆదివారం రాత్రి బండరాళ్లతో కొట్టి చంపిన దుండగులు**
**-సొంత తల్లిని హత్య చేశాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న సాయి తేజ**
**-పీడీ యాక్ట్ కింద జైలుకు వెళ్లి ఇటీవలే విడుదల**
**-ప్రత్యర్థి రౌడీషీటర్ వర్గంపై పోలీసుల అనుమానం**

**నెల్లూరు,జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** నెల్లూరు నగరంలో మరో దారుణ హత్య కలకలం సృష్టించింది. స్థానిక ఆర్టీఓ కార్యాలయం సమీపంలో లక్ష్మీశెట్టి సాయితేజ అనే రౌడీషీటర్‌ను దుండగులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఆదివారం రాత్రి అతడి తలపై బండరాళ్లతో మోది హతమార్చారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న డీఎస్పీలు గిరిధర్, జి. శ్రీనివాసరావు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ హత్యపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఆధారాల సేకరణలో భాగంగా సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

**సాయితేజపై గతంలో పలు కేసులు...**

హత్యకు గురైన సాయితేజపై గతంలో పలు కేసులు ఉన్నాయి. సొంత తల్లిని హత్య చేశాడనే తీవ్రమైన ఆరోపణలు కూడా ఇతడిపై ఉన్నాయి. వరుస నేరాలకు పాల్పడుతున్న సాయితేజపై పోలీసులు గతంలో పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపగా, అతడు ఇటీవలే విడుదలయ్యాడు. ఈ హత్య వెనుక బీవీ నగర్‌కు చెందిన మరో రౌడీషీటర్, అతని అనుచరుల హస్తం ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఆ దిశగా విచారణ కొనసాగుతోంది

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**-ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి**

**ఒంగోలు,ప్రకాశం బ్యూరో, కోస్తా లీడర్ :** ఒంగోలు సమీపంలోని QIS ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో "స్వీప్" నియోజకవర్గ స్థాయి ఓటర్ల అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అనేది రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన అత్యంత శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడు బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మరీ ముఖ్యంగా ఇంజనీరింగ్, ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులు దేశ




భవిష్యత్తును నిర్దేశించడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని, తద్వారా సమాజంలో నవ మార్పునకు శ్రీకారం చుట్టాలని సూచించారు.ఓటరు నమోదు ప్రక్రియను ఎన్నికల కమిషన్ అత్యంత సులభతరం చేసిందని, అర్హత కలిగిన యువత కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లేదా ఎన్వీఎస్పీ పోర్టల్ ద్వారా ఇంట్లోనే ఉండి సులభంగా ఫారం-6 సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని వివరించారు. 108-ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాసంస్థల్లో ప్రత్యేక నమోదు డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని తెలిపిన ఆమె, విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేవలం ఓటు హక్కు పొందడమే కాకుండా, రాబోయే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా, బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిస్తూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలని తెలిపారు.

ఈ అవగాహన సదస్సులో ఒంగోలు ఆర్డీఓ చంద్ర శేఖర్ నాయుడు, ప్రభుత్వ అధికారులు, క్విస్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున సాయం

**-సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ**
**-ఆగస్టు 27న ఆటోను ప్రైవేటు బస్సు ఢీకొట్టిన ఘటన**
**-ఒకే గ్రామానికి చెందిన 8 మంది మృతి చెందిన విషాదం**



**చిలకలూరిపేట,పల్నాడు జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా నిలిచారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ మేరకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఈ నెల 27వ న దుర్ఘటన**

ఈ నెల 27వ తేదీన చిలకలూరిపేట సమీపంలో ఈ దురదృష్టకర సంఘటన చోటు చేసుకుంది. విజయవాడ నుంచి తిరుపతి వెళుతున్న ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సు, ఎదురుగా వస్తున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు ఆటో నుజ్జునుజ్జయి, అందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

**మృతులంతా వేలూరు గ్రామానికిచెందిన వారే..**

మృతులంతా చిలకలూరిపేట మండలం, వేలూరు గ్రామానికి చెందినవారని అధికారులు గుర్తించారు. ఒకే గ్రామానికి చెందిన ఎనిమిది మంది మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు

# పౌరసేవల్లో డేటా అనలటిక్స్.. పాలనలో కొత్త శకానికి చంద్రబాబు శ్రీకారం

**-రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**
**-పౌరసేవలు మెరుగుపరచాలని సీఎం ఆదేశం**
**-పారిశుధ్యంపై రాజీ లేదు**
**-సంక్షేమ హాస్టళ్లలో నెలకోసారి పేరెంట్స్ మీటింగ్ పెట్టాలని సూచన**
**-ప్రభుత్వ శాఖల సేవలు, ధ్రువపత్రాల జారీ మొత్తం ఆన్‌లైన్‌లోనే జరగాలని నిర్దేశం**
**-నిరుపయోగంగా ఉన్న 5.70 లక్షల ఎకరాల భూమిని సద్వినియోగం చేసుకోవాలని ఆదేశాలు**





**అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలు, డేటా అనలటిక్స్‌ను విశ్లేషించడం ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌరసేవలను మరింత మెరుగుపరచాలని, అవసరమైన మార్పులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో 'రియల్ టైమ్ గవర్నెన్స్' పై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం, అల్లూరి విమానాశ్రయం వంటి కార్యక్రమాలకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారని, ఇదే స్ఫూర్తిని ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ కొనసాగించి, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు.

**పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

రాష్ట్రంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటివరకు తాను 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో 20 సార్లు పాల్గొన్నానని గుర్తుచేశారు. ఇదే క్రమంలో సంక్షేమ హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని నిర్దేశించారు.

**ప్రతి నెలా మొదటి ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులను హాస్టళ్లకు ఆహ్వానించాలి**

ప్రతి నెలా మొదటి ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులను హాస్టళ్లకు ఆహ్వానించి, అక్కడి పరిస్థితులు, భోజనం, తాగునీటి సౌకర్యాలపై వివరించాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయన్నారు. అదేవిధంగా అన్నా క్యాంటీన్ల ద్వారా అన్నార్తులకు సాయం అందించే దాతలను గుర్తించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

**అన్ని శాఖలు తమ సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే అందించాలి**

ప్రభుత్వంలోని అన్ని శాఖలు తమ సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే అందించాలని చంద్రబాబు ఆదేశించారు. రెవెన్యూ సహా అన్ని విభాగాలు ధ్రువపత్రాలను ఆన్‌లైన్‌లోనే జారీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమీకృత సేవల విధానం ద్వారా ప్రజలకు వేగంగా నిర్ణయాలు అందేలా చూడాలని అన్నారు. పనితీరు ఆధారంగా జిల్లా, నియోజకవర్గ స్థాయిలో బాధ్యులకు ర్యాంకులు ఇవ్వాలని, లోటుపాట్లను ఎప్పటికప్పుడు సమీక్షించుకుని సరిదిద్దుకోవాలని స్పష్టం చేశారు.

**అవేర్' వేదిక ద్వారా సాగు పరిస్థితిని ఎప్పటికప్పుడు అధ్యయనం చేయాలి**

వ్యవసాయ రంగంలో 'అవేర్' వేదిక ద్వారా రాష్ట్రంలోని సాగు పరిస్థితిని ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి, రైతులకు అవసరమైన సూచనలు అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రకృతి సేద్యం చేసే రైతులను పూర్తిస్థాయిలో ప్రోత్సహించాలన్నారు. ఉద్యాన పంటలను కాపాడుకునేందుకు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న 5.70 లక్షల ఎకరాల భూమిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే దరఖాస్తుల పరిష్కారంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని నిర్దేశించారు.ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# 100% సబ్సిడీ వేరుశనగ విత్తనాలు.. రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**




**ఆమనగల్లు, ఆగస్టు 31 జర్నలిస్ట్ డైరీ :** జాతీయ ఆహార నూనెల మిషన్--నూనెగింజలు (NMEO--Oilseeds) పథకం కింద ఆమనగల్ రైతు వేదికలో సోమవారం కడ్తాల్, తలకొండపల్లి, ఆమనగల్ మండలాల రైతులకు 100 శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలను వినియోగించడం ద్వారా పంట దిగుబడి, రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. ఆమనగల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని మూడు మండలాల్లో సుమారు 2,500 ఎకరాలకు 2,000 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలను సబ్సిడీపై అందించడం ద్వారా నూనెగింజల సాగును ప్రోత్సహించడమే లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, ఏడీఏలు పద్మజ, శోభారాణి, తలకొండపల్లి ఏవో రేణుక చక్రవర్తి, ఆమనగల్ ఏవో శ్రీనివాస్‌గౌడ్, కడ్తాల్ ఏవో కవిత, ఏఈవోలు పాల్గొన్నారు. అలాగే ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, వైస్ చైర్మన్ గీతా ఆచారి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, తలకొండపల్లి పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, మూడు మండలాల సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.


# వెలిగొండపై మాటల యుద్ధం.. జగన్ కు లోకేశ్ కౌంటర్

**-వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం వేళ...**
**-టీడీపీ, వైసీపీ విమర్శల పర్వం**
**-నీళ్లు లేకుండానే జగన్ ప్రాజెక్టును ప్రారంభించారంటూ లోకేశ్ ఎద్దేవా**
**-తొలి దశ పూర్తి చేసి నల్లమల సాగర్‌లోకి నీటిని విడుదల చేసిన చంద్రబాబు**
**-తన తండ్రి, తన ఘనతేనంటూ ముందురోజు పోస్ట్ పెట్టిన జగన్**
**-వైసీపీ అధినేత జగన్ లక్ష్యంగా లోకేష్ సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు**




వెలిగొండ సొరంగాల తవ్వకం పనులు ఇలా.. (కి.మీ.లలో)

| పనులు | 2004-14 (వైఎస్సార్ హయాంలో) | 2014-19 (చంద్రబాబు హయాంలో) | 2019-24 (వైఎస్ జగన్ హయాంలో) | మొత్తం (కి.మీ.లలో) |
|---|---|---|---|---|
| టన్నెల్-1 | 11.586 కి.మీ. | 4.331 కి.మీ. | 2.883 కి.మీ. | 18.800 కి.మీ. |
| టన్నెల్-2 | 8.747 కి.మీ. | 2.355 కి.మీ. | 7.685 కి.మీ. | 18.787 కి.మీ. |
| మొత్తం | 20.333 కి.మీ. | 6.686 కి.మీ. | 10.568 కి.మీ. | 37.587 కి.మీ. |


Lokesh Nara @naralokesh · Follow

Look closely at the visuals..

In 2024, @ysjagan created history... He "inaugurated" an irrigation project... without any water in it. 😂

A fake inauguration - only @YSRCParty could pull this off!

#PsychoFekuJagan
#VeligondaProject
#CBNfulfillsVeligondaDream

YS Jagan Mohan Reddy @ysjagan
నాన్నగారి స్వప్నమైన వెలిగొండ ప్రాజెక్టు సాకారం కావడం ఎంతో సంతోషంగా ఉంది. ఆ మహాయజ్ఞంలో భాగస్వామిని కావడం, మా ప్రభుత్వ హయాంలో అత్యంత క్లిష్టమైన జంట సొరంగాలను పూర్తిచేసి జాతికి అంకితం చేయడం, ఇవాళ వాటి ద్వారా కృష్ణా జలాలు ప్రవహించడం నాకు ఎంతో సంతృప్తినిస్తోంది. రక్షిత మంచినీరు లేక

**అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంతో పాటు నెల్లూరు, కడప జిల్లాల్లోని పలు వెనుకబడిన ప్రాంతాల దశాబ్దాల కలను సాకారం చేసే వెలిగొండ ప్రాజెక్టు, ఇప్పుడు తెలుగుదేశం, వైసీపీల మధ్య తీవ్ర రాజకీయ వివాదానికి కేంద్రంగా మారింది. మంత్రి నారా లోకేశ్.. వైసీపీ అధినేత జగన్ ను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడం తెలిసిందే.

**"ఆ విజువల్స్‌ను దగ్గరగా చూడండి" ....**

నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో, "ఆ విజువల్స్‌ను దగ్గరగా చూడండి" అంటూ కొన్ని ఫోటోలను పోస్ట్ చేశారు. "2024లో వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారు. నీళ్లు లేని ఒక నీటిపారుదల ప్రాజెక్టును ప్రారంభించారు. ఇలాంటి ఫేక్ ప్రారంభోత్సవం వైసీపీకే సాధ్యం!" అని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వం 2024 మార్చిలో సొరంగాలు పూర్తి చేసిన



సందర్భంగా నీటి ప్రవాహం లేకుండానే ప్రారంభోత్సవం జరిపిందని, ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం నిజంగా నీటిని విడుదల చేసిందని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

**వెలిగొండ ప్రాజెక్టు ఘనత తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డిది, తన ప్రభుత్వానిదే...**

కాగా, జగన్ నిన్న ఒక సుదీర్ఘ పోస్ట్‌లో వెలిగొండ ప్రాజెక్టు ఘనత తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డిది, తన ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కీలకమైన సొరంగాల పనులను తమ ప్రభుత్వమే పూర్తి చేసిందని, టీడీపీ హయాంలో పనులు నెమ్మదిగా సాగాయని విమర్శించారు. ఈ పోస్టుకు కౌంటర్‌గానే లోకేశ్ తాజా విమర్శలు చేశారు.

**వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభించిన సీఎం**

సోమవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభించి, నల్లమల సాగర్‌లోకి కృష్ణా జలాలను విడుదల చేశారు. తొలి విడతగా 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయడంతో, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరవు, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు చెందిన సుమారు 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందనుంది

## బిజినెస్

# సెప్టెంబర్ 1 నుంచి కార్ల ధరలు పెంపు!

**టాటా మోటార్స్, హ్యుందాయ్ వాహనాలపై ధరల సవరణ**



**న్యూఢిల్లీ:**
కారు కొనుగోలు చేయాలనుకునే వారికి మరోసారి ధరల పెంపు భారం తప్పనుంది. సెప్టెంబర్ 1 నుంచి టాటా మోటార్స్, హ్యుందాయ్ మోటార్ ఇండియా సంస్థలు తమ ప్యాసింజర్ వాహనాల ధరలను పెంచనున్నాయి. పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలు, ముడి పదార్థాల ధరలు, ద్రవ్యోల్బణం, నిర్వహణ ఖర్చుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థలు వెల్లడించాయి. టాటా మోటార్స్ పెట్రోల్, డీజిల్, విద్యుత్ కార్ల ధరలను గరిష్ఠంగా రూ.25,000 వరకు పెంచనుంది. మోడల్, వేరియంట్‌ను బట్టి పెంపు వేర్వేరుగా ఉండనుంది. మరోవైపు హ్యుందాయ్ మోటార్ ఇండియా కూడా తన వాహన శ్రేణిపై గరిష్ఠంగా 1 శాతం వరకు ధరలు పెంచనుంది. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక-రాజకీయ పరిస్థితులు, పెరుగుతున్న ముడి పదార్థాల ధరలు, ఇతర నిర్వహణ వ్యయాల ప్రభావంతో ధరల సవరణ చేపడుతున్నట్లు సంస్థ తెలిపింది. సెప్టెంబర్ 1 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానుండటంతో కార్ల కొనుగోలుదారులపై అదనపు భారం పడనుంది. కొత్త కారు కొనుగోలు చేయాలనుకునే వారు ధరల పెంపును పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**-సెన్సెక్స్ 307 పాయింట్లు పతనం.. 24,100 దిగువకు నిఫ్టీ**

**ముంబయి**
దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైనప్పటి నుంచే ప్రధాన సూచీలు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. రోజంతా ఒడిదుడుకుల మధ్య కొనసాగిన మార్కెట్లు చివరికి నష్టాల్లోనే స్థిరపడ్డాయి. పెట్టుబడిదారుల అప్రమత్తత, కీలక షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి.
ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 307.23 పాయింట్లు (0.40 శాతం) నష్టపోయి 76,957.27 వద్ద ముగిసింది. దీంతో సెన్సెక్స్ 77 వేల మార్కు దిగువకు చేరింది. మరోవైపు ఎన్ఎస్ఈ నిఫ్టీ 95.25 పాయింట్లు (0.39 శాతం) తగ్గి 24,080.40 వద్ద స్థిరపడింది. మార్కెట్‌లో ప్రధాన రంగాలకు చెందిన పలు షేర్లలో అమ్మకాల ఒత్తిడి




కనిపించడంతో సూచీలు రోజంతా నష్టాల నుంచి పూర్తిగా కోలుకోలేకపోయాయి.


**లాభాల్లో కొన్ని షేర్లు**
మార్కెట్ మొత్తం నష్టాల్లో ఉన్నప్పటికీ కొన్ని కంపెనీల షేర్లు మాత్రం లాభాలను నమోదు చేశాయి. ఏథర్ ఎనర్జీ, ఇండెజీన్, సీఈ ఇన్ఫో సిస్టమ్స్ షేర్లు టాప్ గెయినర్స్ జాబితాలో నిలిచాయి. ఈ కంపెనీల షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది.

**అదానీ గ్రూప్ షేర్లకు నష్టం**
మరోవైపు అదానీ గ్రూప్‌కు చెందిన కీలక షేర్లలో అమ్మకాల ఒత్తిడి నెలకొంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పవర్ షేర్లు నష్టాలను చవిచూశాయి. ఈ షేర్లలో క్షీణత మార్కెట్ సెంటిమెంట్‌పై కూడా ప్రభావం చూపింది. మొత్తంగా చూస్తే సోమవారం దేశీయ మార్కెట్లలో కొనుగోళ్ల కంటే అమ్మకాలే పైచేయి సాధించాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ రెండూ నష్టాల్లో ముగిశాయి. రానున్న రోజుల్లో అంతర్జాతీయ మార్కెట్ల పరిణామాలు, విదేశీ పెట్టుబడుల కదలికలు, కీలక కంపెనీల షేర్ల పనితీరు మార్కెట్ దిశను నిర్ణయించే అవకాశముంది

# ఇంటర్నెట్ లేకున్నా.. ఫోన్‌పే సేవలు

**ఫీచర్ ఫోన్లతోనే డిజిటల్ లావాదేవీలు**


**న్యూఢిల్లీ:**
ఇంటర్నెట్ సదుపాయం లేని ఫీచర్ ఫోన్ల వినియోగదారులకు డిజిటల్ చెల్లింపులను మరింత చేరువ చేసేందుకు ఫోన్‌పే సంస్థ కొత్త సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా సులభంగా నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలనే లక్ష్యంతో ఈ సేవను ప్రారంభించింది. ఈ సేవ ద్వారా స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ అవసరం లేకుండానే వినియోగదారులు డబ్బులు పంపడం, బిల్లులు చెల్లించడం, బ్యాంకు ఖాతాలోని నగదు నిల్వను తెలుసుకోవడం వంటి లావాదేవీలు చేసుకోవచ్చు. ఇందుకోసం నాలుగు రకాల మార్గాలను సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చింది.




స్వయంచాలక వాయిస్ సేవ, దరఖాస్తు ఆధారిత విధానం, ఫోన్‌కు వచ్చిన సంకేతంతో లావాదేవీ, సమీప ధ్వని ఆధారిత చెల్లింపుల ద్వారా సేవలను వినియోగించుకోవచ్చు. పలు భారతీయ భాషల్లో ఈ సేవ అందుబాటులో ఉండటం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందని సంస్థ పేర్కొంది. భారతీయ రిజర్వ్ బ్యాంకు, జాతీయ చెల్లింపుల సంస్థ సహకారంతో ఈ సేవను రూపొందించారు. ఇంటర్నెట్ సదుపాయం తక్కువగా ఉన్న ప్రాంతాల్లోనూ సురక్షితమైన డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు ఈ విధానం ఉపయోగపడనుంది.

# ఐపీఎల్‌లో 'ఇంపాక్ట్ ప్లేయర్' ఎత్తేస్తారా?

**-ఫ్రాంచైజీల అభిప్రాయం కోరిన బీసీసీఐ**
**-ఫీడ్ బ్యాక్ ఆధారంగా బీసీసీఐ నిర్ణయం**






ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో అత్యంత చర్చనీయాంశంగా మారిన 'ఇంపాక్ట్ ప్లేయర్' నిబంధన భవిష్యత్తుపై మళ్లీ ఉత్కంఠ నెలకొంది. ఈ నిబంధనపై తమ అభిప్రాయాలను, సూచనలను సేకరించేందుకు బీసీసీఐ అన్ని ఫ్రాంచైజీల అభిప్రాయాలను కోరింది. ఫ్రాంచైజీలు తమ క్రికెట్ ఆపరేషన్స్ టీమ్‌లతో చర్చించి ఆగస్టు 31 నాటికి సమగ్ర ఫీడ్‌బ్యాక్‌ను పంపాలని బీసీసీఐ స్పష్టం చేసింది. మ్యాచ్‌లలో 200 ప్లస్ స్కోర్లు సులువుగా నమోదు కావడం, బౌలర్లపై తీవ్ర ప్రభావం పడుతుందన్న విమర్శల నేపథ్యంలో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది.గత సీజన్‌కు ముందు జరిగిన కెప్టెన్ల సమావేశంలో ఈ నిబంధన మరో సీజన్ పాటు కొనసాగుతుందని బీసీసీఐ సంకేతాలు ఇచ్చింది. అయితే, ప్రస్తుత సీజన్ ముగిసిన తర్వాత ఫ్రాంచైజీల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరించడం క్రికెట్ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అంపైరింగ్, ప్రాక్టీస్ సెషన్లు, మైదానంలో వసతులు, పీఎంఓఏ (ప్లేయర్స్ అండ్ మ్యాచ్ ఆఫీషియల్స్ ఏరియా) భద్రతా అంశాలతో పాటు 'ఇంపాక్ట్ ప్లేయర్' అంశాన్ని బీసీసీఐ ప్రధానంగా ప్రస్తావించడం ఈ రూల్ రద్దయ్యే అవకాశాలను సూచిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఐపీఎల్‌లో 12వ ఆటగాడిని ఉపయోగించుకునే ఈ ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌పై భారత స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శుభ్‌మన్ గిల్‌లు ఇప్పటికే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రూల్ వల్ల ఆల్‌రౌండర్ల ప్రాధాన్యత తగ్గుతోందని, బౌలర్లకు సవాల్‌గా మారుతోందని వారు వాపోయారు. మ్యాచ్‌లో ఓ బ్యాటర్ లేదా బౌలర్ అదనంగా రావడం వల్ల జట్ల మధ్య సమతుల్యత దెబ్బతింటోందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.మరోవైపు, గత సీజన్‌లో మైదానంలోని పీఎంఓఏ (ప్లేయర్స్ అండ్ మ్యాచ్ ఆఫీషియల్స్ ఏరియా) పరిధిలోకి అపరిచిత వ్యక్తులు ప్రవేశించడాన్ని కూడా బీసీసీఐ తీవ్రంగా పరిగణించింది. యాంటీ కరప్షన్ నిబంధనల ఉల్లంఘనపై ఫ్రాంచైజీల నుంచి ఫీడ్‌బ్యాక్ కోరింది. ఫ్రాంచైజీలు ఇచ్చే నివేదిక ఆధారంగా రాబోయే ఐపీఎల్ సీజన్లలో ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనను కొనసాగించాలా లేదా పూర్తిగా పక్కన పెట్టాలా అనే దానిపై బీసీసీఐ కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది.

# కోహ్లీ చేతిపై కొత్త పచ్చబొట్టు.. ఐదు సెషన్లు దాటినా పూర్తవ్వలే..!

భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ  రికార్డులే కాదు.. అతడి ఒంటిపై ఉన్న టాటూ లు కూడా ప్రత్యేకమే. ఇప్పటికే అతడి శరీరంపై 11 పచ్చబొట్లు ఉండగా.. తాజాగా మరో టాటూకు సిద్ధమయ్యాడు విరాట్. ఇందుకోసం ఏకంగా ఐదు సెషన్లు కేటాయించాడీ స్టార్ బ్యాటర్. అయినా సరే ఆ టాట్టూ పూర్తి కాలేదు. త్వరలోనే వెస్టిండీస్ పర్యటనకు ముందు అతడు వేయించుకుంటున్న ఈ పచ్చబొట్టులో ఏం విషయం దాగుందోనని అభిమానులు ఆసక్తి కనబరుస్తున్నారు.క్రికెటర్లు, ఫుట్‌బాల్ ప్లేయర్ల ఒంటిపై పచ్చబొట్లు కొత్తేమి కాదు. తమ కెరీర్లోని మధుర క్షణాలు, తమ రికార్డులు.. వరల్డ్ కప్ ట్రోఫీని టాటూగా వేయించుకునేవాళ్లు చాలామందే. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కూడా టాట్టూ లవరే. ఇప్పటికే అతడి శరీరంపై 11 పచ్చబొట్లు ఉన్నాయి. ఇప్పుడు మరో టాట్టూతో అభిమానుల్లో ఆసక్తి రేపాడీ రన్ మెషీన్. ఎడమ చేతిపై టాటూ కోసం ఏకంగా ఐదు సెషన్లు





కేటాయించాడు. అయినా సరే ఇంకా పూర్తి కాలేదు.ఇంతకూ అది ఏంటో తెలుసా.. నీటి బొట్టు తరంగాలను ప్రతిబింబించే టాట్టూ. నీటి బొట్టు పడినప్పుడు ఏర్పడే వలయాలను కోహ్లీ చేతిపై ఎంతో నేర్పుగా, ఓపికగా వేస్తున్నాడు అలెన్స్ స్టూడియోస్ ఆర్టిస్ట్. అయితే.. తాను కొత్త టాటూ వేయించుకుంటున్న విషయాన్ని టీమిండియా స్టార్ మాత్రం బహిరంగంగా వెల్లడించలేదు. ఇటీవలే.. ఇంగ్లండ్‌పై లార్డ్స్ వన్డేలో అర్ధ శతకంతో మెరిసిన కోహ్లీ.. వెస్టిండీస్ పర్యటనకు సిద్ధమవుతున్నాడు. వచ్చే వన్డే ప్రపంచకప్ ఆడడమే లక్ష్యంగా పెట్టుకున్న అతడు.. కరీబియన్ గడ్డపై తన స్టయిల్లో చెలరేగాలని భావిస్తున్నాడు. ప్రస్తుతానికి 50 ఓవర్ల ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్న 37 ఏళ్ల కోహ్లీ ఖాతాలో 54 సెంచరీలు, 79 అర్ధ శతకాలు ఉన్న విషయం తెలిసిందే.

## స్పోర్ట్స్

# ఒక్క పరుగు ఇవ్వకుండా 3 వికెట్లు. చరిత్ర సృష్టించిన దీప్తి శర్మ!

**ఆసియాకప్ 2026లో దీప్తి శర్మ అరుదైన రికార్డు**
**పరుగు ఇవ్వకుండా 3 వికెట్లు తీసిన స్పిన్నర్**
**171 వికెట్లతో టి20ల్లోనే నంబర్-1 బౌలర్‌గా ఘనత**



దుబాయ్ వేదికగా జరిగిన మహిళల టీ20 ఆసియా కప్ 2026 తొలి మ్యాచ్‌లో భారత స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ చారిత్రాత్మక ఘనత సాధించింది. కెరీర్‌లో తన 150వ అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడిన దీప్తి, థాయ్‌లాండ్‌పై వేసిన 7 బంతుల్లో ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా ఏకంగా 3 వికెట్లు పడగొట్టి (3/0) సరికొత్త చరిత్ర సృష్టించింది. మహిళల టీ20ల్లో మూడు లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు తీసి సున్నా పరుగులు ఇచ్చి మ్యాచ్ ముగించిన తొలి భారతీయ బౌలర్‌గా దీప్తి నిలిచింది.ఈ 3 వికెట్లతో దీప్తి శర్మ అంతర్జాతీయ మహిళల టి20 క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించుకుంది. ఇప్పటివరకు 170 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్న థాయ్‌లాండ్ బౌలర్ థిపట్చా పుత్తవాంగ్‌ను దాటుకుని 171 వికెట్లతో దీప్తి నంబర్ 1 స్థానానికి చేరుకుంది. అలాగే 2022లో శ్రీలంకపై రేణుకా సింగ్ (3/5) నెలకొల్పిన అత్యల్ప పరుగుల స్పెల్ రికార్డును కూడా దీప్తి అధిగమించింది.


మహిళల టీ20 క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు..
171 - దీప్తి శర్మ (భారత్)
170 - తిపట్చా పుట్టావాంగ్ (థాయ్‌లాండ్)
164 - హెన్రియెట్ ఇషిమ్వే (ర్వాండా)
154 - సోఫీ ఎక్లెస్టోన్ (ఇంగ్లాండ్)
153 - కారీ చాన్ (హాంకాంగ్)
153 - ఒన్నిచా కమ్‌చోంపు (థాయ్‌లాండ్)

టీ20లో భారత మహిళా జట్టు తరపున 3 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు తీసినప్పుడు అత్యల్ప పరుగులు ఇచ్చిన బౌలర్లు వీరే..
3/0 - దీప్తి శర్మ VS థాయిలాండ్, దుబాయ్, 2026
3/5 - రేణుక సింగ్ VS శ్రీలంక, సిల్హెట్, 2022
3/6 - పూజా వస్త్రాకర్ VS మలేషియా, కౌలాలంపూర్, 2018
3/6 - టిటాస్ సాధు VS శ్రీలంక, హాంగ్‌జౌ, 2023
3/6 - రాధా యాదవ్ VS దక్షిణాఫ్రికా, చెన్నై, 2024

ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. భారత్.. థాయ్‌లాండ్‌పై 94 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 159/9 పరుగులు చేసింది. షఫాలీ వర్మ (64) హాఫ్ సెంచరీతో రాణించింది. అనంతరం 160 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన థాయ్‌లాండ్.. 65 పరుగులకే కుప్పకూలింది.

# శ్రీవిష్ణు నుంచి మరో కొత్త సినిమా.


### కామెడీకి దూరంగా ఎమోషనల్ కథతో వస్తున్న యంగ్ హీరో!




వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న యంగ్ హీరో శ్రీవిష్ణు మరో కొత్త సినిమాను ప్రకటించారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శ్రీవిష్ణు.. ఈసారి మాత్రం సరికొత్త ఎమోషనల్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ సమర్పణలో హారికా సూర్యదేవర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కొత్త దర్శకుడు సన్నీ సంజయ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. హారికా హాసిని ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత చినబాబు పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ గ్లింప్స్ విడుదల చేశారు.తాజాగా విడుదలైన గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. చిన్నప్పటి నుంచి ఎన్నో కలలు కనే ఓ సాధారణ మధ్యతరగతి అబ్బాయి.. కుటుంబ ఆర్థిక పరిస్థితులు, బాధ్యతల కారణంగా తన ఆశలను పక్కన పెట్టి సాధారణ జీవితాన్ని కొనసాగించే పరిస్థితిని ఇందులో చూపించినట్లు తెలుస్తోంది. మంచి కాలేజీలో చదవాలనే కోరిక ఉన్నా కుటుంబ పరిస్థితుల కారణంగా సాధారణ కాలేజీలో చదవడం.. జీవితంలో ఎన్నో సాధించాలని ఆశించినా కుటుంబ బాధ్యతల కోసం ఉద్యోగం చేయడం.. ఇలా ఎంతోమంది మిడిల్ క్లాస్ యువకుల జీవితాల్లో ఎదురయ్యే పరిస్థితులను ఈ సినిమాలో చూపించబోతున్నట్లు గ్లింప్స్ ద్వారా అర్థమవుతోంది. శ్రీవిష్ణు సినిమాలంటే సాధారణంగా కామెడీ, ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు డిఫరెంట్ కాన్సెప్ట్‌లు గుర్తుకొస్తాయి. అయితే ఈసారి ఆయన అందుకు భిన్నంగా ఎమోషనల్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. తన కలలను, ఆశలను కుటుంబం కోసం త్యాగం చేసే మిడిల్ క్లాస్ యువకుడి పాత్రలో శ్రీవిష్ణు కనిపించనున్నారని సమాచారం. గ్లింప్స్‌లో చూపించిన సన్నివేశాలు కూడా పాత్రలోని ఎమోషన్‌ను హైలైట్ చేసేలా ఉన్నాయి. దీంతో ఈ సినిమా శ్రీవిష్ణు కెరీర్‌లో మరో డిఫరెంట్ మూవీగా నిలిచే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైనట్లు చిత్రబృందం వెల్లడించింది. ప్రస్తుతం సినిమా చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతోంది. అయితే ఇప్పటివరకు ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్‌ను మాత్రం ప్రకటించలేదు. కథ, పాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలను మేకర్స్ రాబోయే రోజుల్లో వెల్లడించే అవకాశం ఉంది. శ్రీవిష్ణు, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అభిమానుల్లోనూ ఆసక్తి పెరుగుతోంది.

# బాలయ్య కొత్త సినిమాకు రెండక్షరాల టైటిల్ ఫిక్స్..

### -సెప్టెంబర్ 6న భారీ ప్రకటన




నందమూరి నటసింహం బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ చీదీఖ111పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో 'వీరసింహారెడ్డి' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని అందించిన ఈ కాంబినేషన్ మరోసారి చేతులు కలపడంతో.. ఈ సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో మొదటి నుంచే ఉంది. బాలయ్య పుట్టినరోజు సందర్భంగా విడుదలైన గ్లిమ్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.తాజాగా ఈ మూవీకి సంబంధించి మేకర్స్ కీలక అప్డేట్ ఇచ్చారు. సినిమా అధికారిక టైటిల్‌తో పాటు థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను సెప్టెంబర్ 6న ప్రకటించనున్నట్లు వెల్లడించారు. దీంతో నందమూరి అభిమానుల్లో ఒక్కసారిగా ఆసక్తి పెరిగింది.చీదీఖ111 కోసం ఇప్పటికే రెండు పవర్‌ఫుల్ టైటిల్స్ పరిశీలనలో ఉన్నట్లు గత కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. '+ూణ', 'ణాూణాూ' (దాదా) అనే టైటిల్స్‌లో ఒకదాన్ని సినిమాకు ఖరారు చేసే అవకాశం ఉందని టాక్ వచ్చింది.బాలకృష్ణ మాస్ ఇమేజ్‌కు, గోపీచంద్ మలినేని మార్క్ యాక్షన్ ఎలిమెంట్స్‌కు ఈ రెండు టైటిల్స్ బాగా సెట్ అవుతాయని చిత్ర వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం 'దాదా' టైటిల్‌నే దాదాపుగా ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది.అయితే దీనిపై అధికారిక క్లారిటీ మాత్రం సెప్టెంబర్ 6న రానుంది. ఆ రోజే టైటిల్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించనుండటంతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. గోపీచంద్ మలినేని ఈసారి బాలయ్యను సరికొత్త యాక్షన్ అవతార్‌లో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. సినిమా కథ ముంబై నేపథ్యంలో సాగే గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం.బాలకృష్ణ ఇమేజ్‌కు తగ్గట్టుగా భారీ యాక్షన్ సన్నివేశాలతో పాటు పవర్‌ఫుల్ డైలాగ్స్, మాస్ ఎలివేషన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని టాక్. బాలయ్య పాత్రను దర్శకుడు మరింత స్టైలిష్‌గా, మాస్ యాంగిల్‌లో డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో మరో ఆసక్తికరమైన అంశం మంచు మనోజ్ విలన్‌గా నటిస్తుండటం. బాలకృష్ణకు ప్రత్యర్థిగా మనోజ్ పవర్‌ఫుల్ నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారు. బాలయ్య, మనోజ్ మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు కీలకంగా ఉంటాయని తెలుస్తోంది. ఇద్దరు మాస్ యాక్టర్స్ ముఖాముఖి తలపడే సన్నివేశాలు అభిమానులకు మంచి ట్రీట్ ఇస్తాయని చిత్ర వర్గాలు భావిస్తున్నాయి. ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. మరోవైపు ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నారు. బాలయ్య సినిమాలకు తమన్ అందించే మాస్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండటంతో ఈ సినిమాపైనా అంచనాలు పెరిగాయి.

# 'ఆదర్శకుటుంబం' కోసం క్లాసిక్ సాంగ్ రీమేక్?




తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో వెంకటేశ్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'ఆదర్శకుటుంబం: హౌస్ నెం 47' సినిమా ముందు వరుసలో ఉంటుంది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. ఆ సినిమాల విజయాల్లో వెంకటేశ్ నటన, త్రివిక్రమ్ రచన ప్రధాన పాత్రలు పోషించాయనడం అతిశయోక్తి కాదు. అప్పుడు వెంకటేశ్ సినిమాకి రచయితగా పనిచేసిన త్రివిక్రమ్.. ఇప్పుడు అదే వెంకటేశ్‌ని డైరెక్ట్ చేస్తున్నారు. దాంతో 'ఆదర్శకుటుంబం' సినిమాపై ఆడియన్స్‌లో అంచనాలు ఆకాశమంత ఏర్పడ్డాయి. అక్టోబర్ 2న గాంధీజయంతి కానుకగా సినిమా విడుదల కానున్నది ఇదిలావుంటే.. ఈ సినిమాకు సంబంధించిన ఓ అసక్తికరమైన వార్త ప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నది. ఆ వివరాల్లోకెళ్తే.. వెంకటేశ్ చిత్ర విజయాల్లో 'కూలీ నెం 1' సినిమా ఒకటి. ఆ సినిమాలోని 'దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా.. దయుంచయ్యా దేవా..' సాంగ్ ఎంత హిట్టో అందరికీ తెలిసిందే. వినాయకచవితి పందిళ్లలో నేటికీ ఈ పాట మారుమోగుతూనే ఉంది. ఆ పాటను ఈ సినిమా కోసం రీమేక్ చేస్తున్నట్టు తెలిసింది. ఇదే నిజమైతే.. సినిమాకు ఈ పాట ప్రత్యేక ఆకర్షణ కాకమానదు.క్లైమాక్స్, ఓ పాట మినహా ఈ సినిమా షూటింగ్ పూర్తయిందని టాక్. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఫ్యామిలీ ఎమోషన్స్ ప్రధానంగా సాగే ఈ సినిమాలో శ్రీనిధిశెట్టి కథానాయిక. నివేదా పేతురాజ్, యువిన, రాజ్ ప్రజ్వల్, రావురమేశ్, సత్య, బ్రహ్మాజీ ఇతర పాత్రధారులు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఈచిత్రం రూపొందుతున్న విషయం తెలిసిందే.



# ఆమె వల్లే పేరు మార్చుకున్నా..

వ్యక్తిగత జీవితాన్ని, వృత్తిపరమైన బాధ్యతలనూ రెండిటినీ సమానంగా ఎంజాయ్ చేస్తుంటారు నటి కియారా అద్వానీ. పెళ్లి, ప్రెగ్నెన్సీ, పేరెంట్‌హుడ్.. ఇలా జీవితంలో ఎన్ని కొత్త దశలు వచ్చినా ఆమె కెమెరాకు బ్రేక్ ఇవ్వకపోవడానికి కారణం అదే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన జీవితంలోని ఆసక్తికరమైన అంశాలను కియారా వెల్లడించారు. 'మా అమ్మ టీచర్. నేనూ అమ్మలా టీచర్ కావాలనుకున్నా. కానీ నటిని అయ్యాను. డెస్టినీ అంటే అదే. నా అసలు పేరు ఆలియా. నేను ఇండస్ట్రీకి వచ్చేనాటికే అలియాభట్ పాపులర్. అందుకే పేరు మార్చుకోవాల్సి వచ్చింది. 'అంజానా అంజానీ' సినిమాలో ప్రియాంక చోప్రా పోషించిన 'కియారా' పాత్రంటే నాకెంతో ఇష్టం.అందుకే ఆ పాత్ర పేరునే నా పేరుగా మార్చుకున్నా. 'ఫగ్లీ'తో నా కెరీర్ మొదలైనా, 'ఎంఎస్ ధోని: ది అన్ టోల్డ్ స్టోరీ' చిత్రం నా కెరీర్‌ని మలుపు తిప్పింది. అందులో నేను పోషించిన 'సాక్షి' పాత్ర నన్ను స్టార్‌ని చేసింది. కెరీర్ అనేది కొన్నాళ్లు కొనసాగాలంటే ఫిట్‌గా ఉండాలి. అందుకే వర్కవుట్లు బోరింగ్ అయినా తప్పడం లేదు. ఫిట్‌నెస్ కోసం కిక్ బాక్సింగ్ లాంటివి కూడా చేస్తాను. యాక్షన్ సినిమాలు చేసేటప్పుడు ఆ ట్రైనింగ్ ఉపయోగపడుతుంది. ఖాళీ సమయాల్లో ఇంట్లో కూర్చొని బొమ్మలు గీస్తుంటా. నా బ్యాగ్‌లో ఎప్పుడూ ఓ బుక్, స్కెచ్ పెన్స్, పెన్సిల్స్ ఉంటాయి. అలాగే ఆమెరికన్ సిరీస్, సైకలాజికల్ థ్రిల్లర్స్ చూస్తూ ఎంజాయ్ చేస్తా' అంటూ సరదాగా చెప్పుకొచ్చారు కియారా అద్వానీ

# 'తెల్లకాగితం' విడుదల అప్పుడే



'కోర్ట్'ఫేం హర్ష్ రోషన్ హీరోగా రూపొందుతున్న యువతరం ప్రేమకథ 'తెల్ల కాగితం'. నక్షత్ర కథానాయిక. రమేశ్ బండ్రెడ్డి దర్శకుడు. కృష్ణ కొమ్మాలపాటి నిర్మాత. అక్టోబర్ 2న సినిమా విడుదల కానున్నది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆదివారం మేకర్స్ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్‌లో హీరోహీరోయిన్లు హర్ష్‌రోషన్, నక్షత్ర ఎంతో క్యూట్‌గా కనిపిస్తున్నారు.కురుస్తున్న వర్షపు చినుకులు, గొడుగులా అడ్డ పెట్టుకున్న అరిటాకు, నాయకానాయికల రొమాంటిక్ లుక్స్.. ఇవన్నీ ఎంతో సహజంగా.. సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉన్నాయి. ఇప్పటికే విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచిందని, అన్ని వర్గాల ప్రేక్షకులనూ ఆకట్టుకునేలా సినిమా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి రచన: నందు సవిరిగాన, కెమెరా: కేవీ గుహన్, సంగీతం: విజయ్ బుల్గానిన్, నిర్మాణం: అరుణాచల క్రియేషన్స్.

# పిల్లితో మొదలైన మిస్టరీ..

### 'హతః' టైటిల్ గ్లింప్స్‌తో ఆసక్తి పెంచిన కిరణ్ అబ్బవరం!




యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటుడిగానే కాకుండా నిర్మాతగానూ తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల దాదాపు 50 మంది కొత్తవాళ్లతో తెరకెక్కిన విలేజ్ డ్రామా 'తిమ్మరాజుపల్లి టీవీ' తో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన కిరణ్.. ఇప్పుడు తన బ్యానర్ నుంచి రెండో ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధమయ్యారు. ఈ కొత్త సినిమాకు 'హతః' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు.'హతః' టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను మేకర్స్ చాలా విభిన్నంగా రూపొందించారు. వీడియో ప్రారంభంలో ఒక చీకటి వాతావరణం కనిపించగా.. ఆ తర్వాత కెమెరా ఒక డార్క్ బాక్స్ వైపు జూమ్ అవుతుంది. ఆ బాక్స్‌లో ఒక పిల్లి కనిపిస్తుంది. చివర్లో 'హతః' అనే టైటిల్‌ను రివీల్ చేశారు.అయితే అసలు ట్విస్ట్ అక్కడే ఉంది. "Is the cat alive or.." అంటూ మేకర్స్ ఇచ్చిన క్యాప్షన్ సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచింది. పిల్లి బతికే ఉందా? లేదా? అనే ప్రశ్నతోనే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించే ప్రయత్నం చేశారు. సినిమా కథ, జానర్, పాత్రలు వంటి విషయాలను ప్రస్తుతానికి పూర్తిగా రహస్యంగా ఉంచారు. 'హతః' గురించి మేకర్స్ చెబుతున్న మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని తరహా కథతో ఈ సినిమా రూపొందుతోందట. సాధారణ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, కొత్త జానర్‌లో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. టైటిల్‌తో పాటు గ్లింప్స్, క్యాప్షన్‌లోనూ మిస్టరీని కొనసాగించడంతో అసలు సినిమా ఏ జానర్‌కు చెందింది? కథ ఏంటి? అనే ప్రశ్నలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఒక్క పిల్లిని ప్రధానంగా చూపిస్తూ టైటిల్‌ను ప్రకటించడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీస్తోంది. 'తిమ్మరాజుపల్లి టీవీ' తర్వాత కిరణ్ అబ్బవరం నిర్మాణంలో వస్తున్న రెండో ప్రాజెక్ట్ ఇది. కిరణ్ అబ్బవరం, పౌర్ణమి ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమాకు అనుష్ గోరాక్ రచన, దర్శకత్వంతో పాటు సినిమాటోగ్రఫీ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ చిత్రంలో కుష్లు మద్దాల, రెహ్మాన్, నమ్రిత ఎంవీ, తనూజ పుట్టస్వామి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జెసిన్ జార్జ్ సంగీతం అందిస్తుండగా, అఖిల్ చక్రవర్తి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం 'హతః' చిత్రానికి సంబంధించిన షూటింగ్, కథ, పాత్రలు, విడుదల తేదీ వంటి వివరాలను మేకర్స్ సస్పెన్స్‌లోనే ఉంచారు. టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌తోనే సినిమాపై ఆసక్తిని పెంచిన చిత్రబృందం.. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465